# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 548 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :సోమవారం 21 ఏప్రిల్ 2025    DIGITAL EDITION


## బడాచోర్లు మీటింగు పెట్టడం సిగ్గుచేటు

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో రైతులంతా అల్లాడుతుంటే సీఎం రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడమేంటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు.అకాల వర్షాలు కారణంగా నష్టపోయినరైతులను ఆదుకోవాలని మంత్రులకైనా ఆదేశాలివ్వాలని సూచించారు.వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా దారుస్సలాంలో జరిగిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ స్పాన్సర్డ్ కార్యక్రమమేనన్నారు. వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి మీటింగ్లో పాల్గొని బీజేపీపై విషం చిమ్ముతున్నారని, మజ్లిస్ నేతలు విష సర్పాల కంటే డేంజర్ అన్నారు. ముస్లిం ఓట్లను దండుకుని ముస్లింలను ఆదుకోకుండా వక్ఫ్ ఆస్తులను దోచుకుతింటున్నారని మండిపడుతున్నారు.అది కాంగ్రెస్ సౌజన్యంతో జరిగిన సమావేశందారుస్సలాంలో శనివారం మజ్లిస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ సౌజన్యంతోనే జరిగిందని, వాటికి నిధులు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సమకూర్చిందని బండి అన్నారు. అంబేద్కర్ పెట్టిన భిక్షవల్లే ప్రధాని కాగలిగానని నిండు పార్లమెంట్ లో ప్రకటించిన మహానేత నరేంద్రమోదీ అని, ఆయన ఆలోచనలను, ఆశయాలను సాధించేందుకు మోడీ నిరంతరం కృషి చేస్తున్న నాయకుడన్నారు.



## మరో రెండురోజులు వానలు



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో మరో రెండు రోజులు వానలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది.ఆదివారం సాయంత్రం హైదరాబాద్ నగరంతోపాటు సమీప ప్రాంతాలు, రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసినట్టు ఆ శాఖ అధికారులు తెలిపారు.

## ఎమ్మెల్సీ కవిత కాంగ్రెస్‌పై ధ్వజం

ప్రజా గొంతుక డెస్క్ సోనియా గాంధీ, రాహుల్ గాంధీపై ఈడీ కేసులు నమోదు చేస్తేదేశవ్యాప్తంగాకాంగ్రెస్‌పార్టీఆందోళనకు పిలుపునిచ్చిందని.. కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం కనీసం స్పందించలేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు.జపాన్ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి వర్షాలపై కనీసం రెవెన్యూ అధికారులతో కూడా మాట్లాడలేదని అన్నారు. రాష్ట్రంలో పరిపాలన పూర్తిగా పడకేసిందని మండిపడ్డారు. వర్షాల వల్ల పంట నష్టపోయిన ప్రతి ఎకరానికి రూ.20వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఒకరి మీద ఒకరు ఆధిపత్యం చెలాయించుకునే ప్రయత్నం చేయడం తప్ప ప్రజల సమస్యల గురించి పట్టించుకోవడం లేదని ఎమ్మెల్సీ కవిత మండిపడ్డారు. కమ్యూనిస్టు పార్టీలో కూడా ప్రభుత్వాన్ని నిలదీయకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులు దయనీయ పరిస్థితుల్లో ఉన్నాయని.. ప్రజలు వెళ్లాలంటేనే భయపడుతున్నారని తెలిపారు.



## ఆదివాసీ వీరులకు వందనం



ప్రజా గొంతుక డెస్క్ ఇంద్రవెల్లి అమరుల త్యాగాలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తొలిసారిగా సభను అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క అన్నారు.ఇంద్రవెల్లి అమరవీరుల కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల విలువ గల ట్రైకర్ యూనిట్లను పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన అమరవీరుల సంస్మరణ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## తెలంగాణ సీఎం కు సంప్రదాయ స్వాగతం



ప్రజా గొంతుక డెస్క్ దేశంలోని ప్రఖ్యాత కిటాక్యూషూ నగరంలో తెలంగాణ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి సారథ్యంలోని తెలంగాణ రైజింగ్ బృందానికి స్థానిక జపనీస్ సాంప్రదాయ రీతిలో సాదర స్వాగతం లభించిందిముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారులకు కిటాక్యూషూ నగర మేయర్ కజుహిసా టకేచీ ఆత్మీయ స్వాగతం పలికారు.

## రెండు ప్రముఖ సంస్థలతో కీలక ఒప్పందాలు

ప్రజా గొంతుక డెస్క్ పెట్టుబడుల వరద పారించాలనే లక్ష్యంతో జపాన్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అండ్ టీమ్ బిజీ బిజీగా పర్యటిస్తోంది. నాలుగు రోజులుగా జపాన్‌లోనే ఉంది తెలంగాణ రైజింగ్ బృందం.




## ఖర్గే సంచలన వ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్ కాంగ్రెస్‌అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బీహార్లోని జేడీయూ, బీజేపీ సంకీర్ణ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రి పదవి కోసం పార్టీలు మారతుంటారని ఎద్దేవా చేశారు.బీహార్లోని బక్సర్లో నిర్వహించిన పార్టీ సభలో ఆయన మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీయే ప్రభుత్వాన్ని అధికారం నుంచి తప్పించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. " బీహార్లో జేడీయూ, బీజేపీది అవకాశవాద పొత్తు.ఈ పొత్తు వల్ల రాష్ట్రానికి ఎలాంటి మేలు లేదు. సీఎం పదవి కోసం నితీశ్ కుమార్ పార్టీలు మారుతారు. ఇక ప్రధాని మోదీ అబద్ధాల ఫ్యాక్టరీ నడుపుతున్నారు. బీహార్కు ఇస్తామన్న రూ.1.25 లక్షల కోట్ల ప్యాకేజీ హామీ ఏమైపోయింది ?. దీనిపై సీఎం నితీశ్ను రాష్ట్ర ప్రజలు నిలదీయాలి. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 'మహాగఠ్బంధన్'కు ఓటేయాలి. ఎన్డీయే ప్రభుత్వాన్ని అధికారం నుంచి గద్దె దించాలని" ఖర్గే అన్నారు.



## బిసి రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం తక్షణమే స్పందించాలి



ప్రజా గొంతుక డెస్క్ బిసిలకు విద్యా, ఉద్యోగ రాజకీయ రిజర్వేషన్‌లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి బిసి రిజర్వేషన్ల కు రాజ్యాంగ భద్రత కల్పించాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

## ఉపఎన్నికల కుసిద్ధంగా ఉండండి

ప్రజా గొంతుక డెస్క్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి సంచలన కామెంట్స్ చేశారు. త్వరలోనే రాజేంద్రనగర్ నియోజకవర్గానికి ఉప ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. పార్టీ కార్యాలయంలో కేటీఆర్ మాట్లాడుతూ రాజేంద్ర నగర్ లో జరిగే ఉప ఎన్నికల్లో పటోళ్ల కార్తీక్ రెడ్డి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలవడం ఖాయమని ఆయన చెప్పారు.దీంతో అభిమానులు పెద్దయెత్తునహర్షధ్వనాలుచేశారు.హామీలు అమలుచేయకపోవడంతో...కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడంతో ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, ఉప ఎన్నికలు రావడం ఖాయమని, ఇకపై ఏ ఎన్నిక వచ్చినా బీఆర్ఎస్ పార్టీదే విజయమని తెలిపారు.

# నారా చంద్రబాబు నాయుడ75వ పుట్టినరోజు వేడుకలు

## పుట్ట రజనీకాంత్ తెలుగుదేశం పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ వరంగల్ పార్లమెంట్ హడ్ హక్ కమిటీ మెంబర్

ప్రజా గొంతుక స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి: ఆదివారం రోజున ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టినరోజు వేడుకలను స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండలం కరుణాపురం లోని కరుణాలయ ఎయిడ్స్ హాస్పిటల్ లో ఉన్న పిల్లలకి మధ్యాహ్న భోజనం బిస్కెట్లు బ్రెడ్ పంపిణీ చేయడం జరిగింది అనంతరం కేక్ కటింగ్ చేసి ముఖ్యమంత్రి



చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రెవరెండ్ ఫాదర్ అలెక్స్, టి ఎన్ యు ఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముంజ వెంకట్రాజ్యం గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు బత్తిని ఎల్లయ్య గౌడ్, మేకల రమేష్, ఆరూరి రాజు, కొట్టే దామోదర్ మరియు సిస్టర్స్ ఫాదర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది

# యేసు క్రీస్తు దీవెనలు అందరిపై ఉండాలి

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 20)సూర్యాపేట: ఏసుక్రీస్తు దీవెనలు ప్రజలందరిపై ఉండాలని పాస్టర్ మామిడి శాంసన్ అన్నారు. ఆదివారం సువెన్ ఫార్మా కంపెనీ సమీపంలో న్యూ లైఫ్ మినిస్ట్రీస్ చర్చిలో ఈస్టర్ పర్వదినం సందర్భంగా పాస్టర్




మామిడి శ్యాంసన్ మాట్లాడుతూ. యేసు క్రీస్తు శిలువ మరణాన్ని పొంది మానవాళి పాపాల్ని క్షమించడాని కే భూమిపై మళ్లీ అవతరించారని పేర్కొన్నారు. లోక కళ్యాణం కోసం ప్రభువైన యేసు మళ్లీ వచ్చిన రోజు ఇవాల్టి ఈస్టర్ పర్వదినమని అన్నారు. ప్రేమ,సహనం,శాంతిని పంచిన కరుణామయుడు క్రీస్తు అని, ఆయన ప్రేమస్వరూపుడని పేర్కొన్నారు. మానవుల పాప పరిహారార్థం భూలోకానికి దేవ దేవుడు వచ్చి లోక కళ్యాణార్థం గా పాపము లేని ఏకైక సత్యదేవుడైన ఏసుక్రీస్తు మాత్రమే చనిపోయి తిరిగి లేచినారు అని అన్నారు. అంతిమంగా భగవంతుడు ఒక్కడేనని, ఒకరిపట్ల ఒకరు ప్రేమతో, దయాగుణం తో వ్యవహరించాలని అన్నారు. అనంతరం కోలాటాల తో 40 మంది విద్యార్థినిలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమస్త క్రైస్తవ సోదరులకు ఆయన ఈస్టర్ పండుగ శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ అమ్మ, రంజిత్, రజిత, పాల్, రాజు, యేసు పాదం, విజయ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేదంతో పరిష్కారం

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 20)సూర్యాపేట: దీర్ఘకాలిక రోగాలకు ఆయుర్వేదంతో శాశ్వత పరిష్కార మార్గం ఉంటుందని గండూరి ట్రస్టు నిర్వాహకులు, బిఆర్ఎస్ నాయకులు, జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ అన్నారు.



ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం గండూరి జానకమ్మ రామస్వామి వాటర్ ప్లాంట్ నందు గండూరి ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో శ్రీ దరీయం ఆయుర్వేద నేత్ర క్లినిక్ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు ఆయుర్వేదం అనేది అతి పురాతన కాలం నుండి ఉంది అని ఇంగ్లీష్ మందులు, అలోపతి మందులు వాడితే అప్పటివరకె ఉపశమనం ఉంటుందని ఆయుర్వేద మందులు వాడితే శాశ్వత నివారణ ఉంటుందని తెలిపారు. ఇప్పుడు దయాబెటిస్ అనేది పదిమందిలో ఆరుగురికి వస్తుందని మనం తినే ఆహారం లోపం వలన దయాబెటిస్ వస్తుందని దానికి కూడా ఆయుర్వేద మందులు వాడితే శాశ్వత నివారణ ఉంటుందని తెలిపారు. ఈ క్యాంపులో కంటి మచ్చల క్షీణత, ఆప్టిక్ న్యూరోపతి, కంటి నీటి కాసులు, దూరదృష్టి లోపం, సమీప దృష్టిలోపం, నిరంతర పోడి కన్నులు కండ్ల కలకలు, కీళ్లవాతం కీళ్లలో క్షిణించడం, వెన్నెముక సంబంధిత సమస్యలు, జ్ఞాపకశక్తి సమస్యలు వెన్ను నరాల నొప్పి, ఉబ్బిన నరాలు తదితర వ్యాధులకు చూస్తున్నారని అవకాశాన్ని వార్డు, సూర్యాపేట పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ దాస్, శ్రీ ధరీయం బ్రాంచ్ మేనేజర్ పవన్, బెలిదే శ్రీనివాస్, దేవిరెడ్డి రవీందర్ రెడ్డి, గుండా లక్ష్మయ్య, నూకల వెంకటరెడ్డి, ఉప్పల రాజేంద్రప్రసాద్, కుక్కడప్పు బిక్షం, రాచకొండ శ్రీనివాస్, సవరాల సత్యనారాయణ, బోనగిరి భాస్కర్, కక్కిరేణి చంద్రశేఖర్, సందీప్, కళ్యాణ్, ఇస్మాయిల్, ఎండి లతీఫ్, మురారిశెట్టి జోగయ్య, మిర్యాల శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.



# పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం

మహమ్మదాబాద్ ఏప్రిల్ 20 ప్రజా గొంతుక న్యూస్మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలంలోని ముందలితండా లింగాయపల్లి. గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏ సిఎస్ చైర్మన్ గిరమోని లక్ష్మీ నారాయణ. డి సి సి బి మాజీ చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి.డీసీసీబీ మాజీ డైరెక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి మహమ్మదాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేఎం నారాయణ. ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలని విక్రయించి మద్దతు ధరతో పాటు సన్నాలకు క్వింటాలుకు 500/- బోనస్ కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది అన్నారు.ఈ కార్యక్రమంలో.. మాజీ ఎంపీపీ శాంతి రాంగ్యా నాయక్, పిఎసిఎస్ సీఈవో ఆశన్న, సునీత లక్ష్మయ్య మాజీ సర్పంచ్, కేశవులు,జానీ గ్రామ రైతులు పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు...



# ఫైనాన్స్ వేధింపులు భరించలేక పోతున్నాం పోలీసులను ఆశ్రయించిన. బాధితులు.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్."కామారెడ్డి జిల్లాలో ఎక్కడో ఓ చోట ఫైనాన్స్ కంపెనీల వేధింపులు ఆగడం లేదు. బాధితులను బెదిరిస్తూ వేధింపులకు గురిచేస్తునే ఉన్నారు. ఇలాంటి సంఘటన కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని టేక్రియాల్ గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులను ఇంటికి తాళం వేస్తామని ఫైనాన్స్ కంపెనీ సిబ్బంది బెదిరించారు. బాధితుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి... గ్రామానికి చెందిన మద్దికుంట స్వామి, మద్దికుంట పోచయ్య అనే అన్నదమ్ములు. 2023 ఆక్టోబర్ నెలలో ఇంటిపై ఒక్కొక్కరు 3 లక్షల చొప్పున పట్టణంలోని ఓ ఫైనాన్స్ కంపెనీలో రుణం తీసుకున్నారు. ప్రతి నెల ఈఎంఐ చెల్లిస్తూ వచ్చారు. గత 3 నెలలుగా ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యం కారణంగా ఈఎంఐ చెల్లించలేకపోయారు. దీంతో కంపెనీ సిబ్బంది తరచుగా బాధితుల ఇంటికి, పనిచేస్తున్న చోటికి వెళ్లి ఇబ్బందులకు గురిచేశారు. రెండు రోజుల క్రితం ఈఎంఐ చెల్లించకపోతే ఇంటికి తాళం వేస్తామని బెదిరించారు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. తమకు న్యాయం చేయాలని కోరారు."



# వెన్నెలరెస్టారెంట్ బ్యాంక్,హాల్,నుప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి.

ప్రజాగొంతుకన్యూస్/జోగులాంబగద్వాలజిల్లా ప్రతినిధి.గద్వాలజిల్లాకేంద్రంలోనిభీమ్నగర్కాలనీనందువెన్నెలరెస్టారెంట్,మరియుబ్యాంక్,హాల్,ప్రారంభోత్సవానికిముఖ్యఅతిథిగాగద్వాల,శాసనసభ్యులుబండ్ల.కృష్ణమోహన్,రెడ్డిహాజరయ్యారుఅనంతరంఎమ్మెల్యేకృష్ణమోహన్రెడ్డితనచేతులమీదుగావెన్నెలరెస్టారెంట్,మరియుబ్యాంక్వాల్,నురిబ్బన్,కటింగ్చేసిప్రారంభించడంజరిగింది.అనంతరంఎమ్మెల్యేకృష్ణమోహన్,రెడ్డిహెూటల్,నుపరిశీలించడంజరిగింహెూటల్,యజమాని(పట్నంసత్యనారాయణ)ఎమ్మెల్యేకిశాలువాకప్పిపుష్పగుచ్ఛంఇచ్చిఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యే నాయకులతో కలిసి నూతన హెూటల్లో భోజనంచేయడంజరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయమాజీ చైర్మన్ జంబురామన్,గౌడు,జిల్లాసీనియర్,నాయకులుగడ్డం.కృష్ణారెడ్డి,పటేల్ ప్రభాకర్,రెడ్డి,వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి,శ్రీను,పూడూరు కృష్ణ,నాయకులు సాయి శ్యామ్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,రామాంజనేయులు, నరేందర్రెడ్డి,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# మృత్యుంజయుడు యేసుక్రీస్తు

## విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

ప్రజా గొంతుక /కేసముద్రం/ ఏప్రిల్/ 20కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్లో గల విట్నెస్ ఆఫ్ ట్రూ లైట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ వేడుకలు జరిగాయని ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు మహబుబాబాద్ జిల్లా పాస్టర్స్ అండ్ లే లీడర్స్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షులు అపొస్తలుడు పిల్లి కుమారస్వామి తెలియజేశారు చరిత్రలో ఒకానొక శుభ శుక్రవారం రోజున మానవుల పాపముల పరిహారము కొరకు రక్తము చిందించి మరణించి సమాధి చేయబడిన యేసుక్రీస్తు తిరిగి మృత్యుంజయుడుగా ఆదివారం రోజున లేచిన సందర్భాన్ని క్రైస్తవులు ఈస్టర్ పండగగా జరుపుకుంటారని తెలియజేశారు. ఈ ప్రపంచం అంతటిలో ఏసుక్రీస్తు సమాధి మాత్రమే నేటికీ ఖాళీ సమాధిగా ఉన్నదని అందునుబట్టి ఆయనలో ఏ పాపము లేదని అందుకొరకే ఆయన మరణించి తిరిగి లేచాడని తనయందు విశ్వాసముంచిన వారిని కూడా తిరిగి లేపుతాడని క్రైస్తవులు విశ్వసిస్తున్నారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉదయమే భక్తులందరూ కూడి వచ్చి ఏసుక్రీస్తు వారికి జయ గీతాలు ఆలపించి అనంతరం అందరు కూడా సహపంక్తి భోజనాలు చేసి ఒకరికొకరు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారుఈ కార్యక్రమంలో పిల్లి సరిత, మహిత, భరత్ భూషణ్, డోలి రాములు, కర్ర నరసింహారెడ్డి, పూస అంజయ్య, యాకాంబరం, దాసరి ప్రశాంత్ ఏకాంబరం, పూస కిరణ్, వరిపెల్లి కృపాకర్, చేతి సంతోష్, స్వాతి, చేతి సౌజన్య, పెరుమాండ్ల మేఘన,అణసూర్య తదితరులు పాల్గొన్నారు



# లింగాలలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రంలో ఆదివారం ఒక ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి - 2005 ఆధ్వర్యంలో, జడ్చర్ల ఏగూర్ హాస్పిటల్స్ సహకారంతో నిర్వహించారు. ఈ శిబిరంలో వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, దాదాపు 300 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ మాట్లాడుతూ, మారుమూల గిరిజన ప్రాంత ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. "ఆరోగ్యమే మహాభాగ్యం" అనే విషయాన్ని గుర్తుచేస్తూ, ఇలాంటి శిబిరాలు మరింత మంది ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు.శిబిరంలో సేవలందించిన వైద్యులను, కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన రక్షణ సమితి సభ్యులను శాలువాలతో సత్కరించి, మెమెంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కొర్ర కిషన్ నాయక్, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.డి. అజీమ్, కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి, కోశాధికారి జి.ఆనంద్, సభ్యులు ప్రకాష్, శ్రీకాంత్ గుప్తా, డాక్టర్లు బాలు, జిలాని, హిదిరిస్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు బడిబాట కార్యక్రమంలో భాగంగా. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య. ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 20 కొండమల్లేపల్లిప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని ధోనియాల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్లు అన్నాడు. ఆదివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ధోనియాల గ్రామంలో ఇల్లు ఇల్లు తిరిగి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులు ఉంటారని, ఎవరో పంపుతున్నారని తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపి ఆర్థికంగా నష్టపోవద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలలో కూడా నైపుణ్యాన్ని పెంపొందిస్తామన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, పుస్తకాలు ,యూనిఫామ్ వంటివి ప్రభుత్వం అందజేస్తుందని గుర్తు చేశారు. దేశంలో పేరు పొందిన ప్రముఖులందరూ ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించిన వారేనని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపకుండా ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో టీచర్లు శ్రీనివాస్, ప్రవళిక, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# వర్షాలకు తడిసిన ధాన్యాన్ని

## పరిశీలించిన నర్మెట తహసిల్దార్

ప్రజా గొంతుక న్యూస్ నర్మెట// మండలంలోని వెల్దండ బొమ్మకూరు హనుమంతపూర్ గ్రామం ఐకెపి వద్ద కొనుగోలు కేంద్రాలను నర్మెట తహసిల్దార్ రామానుజ చారి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు రేపు వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలోవర్షాలు ఉన్నందున రైతులు ధాన్యం తడవకుండా పరదాలతో భద్రపరచాలని సూచించారు. రాశుల చుట్టూ లోతుగా గుంతలను తీసి నీళ్లు బయటకు వెళ్లే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు ఈ సందర్భంగా తాజా మాజీ జడ్పిటిసి శ్రీనివాస్, నర్మెట ఆర్ఐ సాయిబాబా రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చండూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికై పదవి ప్రమాణ స్వీకారం చేసిన దోటి నారాయణని

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):పులిపలుపుల కాంగ్రెస్






పార్టీ నాయకులు ఈరోజు వారి స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలో గోలి లింగయ్య, గోలి హుస్సేన్ ,గోలి లింగస్వామి ,గోలి రాములు, గోలి రామకృష్ణ ,గోలి సతీష్ ,గోలి స్వామి ,గోలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు



## కీ.శే. పడకంటి దుర్గయ్య సాగర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలోపాల్గొన్న సుంకిరెడ్డిరాఘవేందర్ రెడ్డి



కల్వకుర్తి, ఏప్రిల్ 20(ప్రజా గొంతుక)

కల్వకుర్తి పట్టణానికి చెందిన కీ.శే. పడకంటి దుర్గయ్య సాగర్,ప్రథమ వర్ధంతి సందర్భంగా ఇవాళ కల్వకుర్తి కెసిఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఐకృత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ - సి.ఈ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా దుర్గయ్య సాగర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. దుర్గయ్య సాగర్ సమాజానికి అందించిన సేవలు ఎప్పటికీ మరవలేనివని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పడకంటి శివతో పాటు ఐకృత ఫౌండేషన్ సభ్యులు, మాజీ సర్పంచ్ పంతుల నాయక్, కొండల్ యాదవ్, రమేష్ నాయక్, యాదయ్య, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు



## గట్టుప్పల మండలంలో అద్దంకి దయాకర్

# దిష్టిబొమ్మ దహనం!

(ప్రజా గొంతుక ప్రతినిధి: ఉప్పరగోని లింగస్వామి:)

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా గట్టుపల్ మండల అధ్యక్షులు రావుల ఎల్లప్ప ఆధ్వర్యంలో అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మ దహనం చేసి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిలువేరు దుర్గయ్య. మండల ఉపాధ్యక్షులు జంపాల సుధాకర్. జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షుడు కంపే దుర్గయ్య. జిల్లా చేనేత విభాగం సహకన్వీనర్ కొంగరి పాండు. 191 బూతు ప్రెసిడెంట్ తీరందాస్ ఆంజనేయులు మరియు సీనియర్ నాయకులు వర్కాల సత్యనారాయణ. గంజి శంకర్. తీరందాసు చక్రపాణి. కర్నాటి వెంకటేశం మరియు మాధగోని భిక్షం. పెండమ్ శ్రీను. ఈడం రాజు. తదితరులు పాల్గొన్నారు. %జుఅస



## ఇందిరమ్మ లబ్ధిదారుల ఇల్లు నిర్మాణ పనులు పరిశీలించిన పినపాక ఎమ్మెల్యే శ్రీపాయం వెంకటేశ్వర్లు గారు.

ప్రజా గొంతుక ప్రతిని ధి నక్కల శ్రీనివాస రావు.

తేదీ 20 -4 -2025 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం తుమ్మల చెరువుగ్రామం కోరం వ రీ వీధిలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు పాయం లక్ష్మీ, కోరంపొట్టెమ్మ , కోరం కుమారి గారి ఇల్లు నిర్మాణం పనులు పరిశీలించిన పి నపాక ఎమ్మెల్యే శ్రీపాయ వెంకటేశ్వర్లు గారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇద్దరమ్మా ఈ ల్లు, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇ ళ్ళను అందించడమే ప్రభుత్వ లక్షమ్ అని చెప్పారు బేస్మెంట్ వరకు పూర్తిచేసిన వెంటనే లక్ష రూపాయలు లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని పేర్కొన్న పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీపాయ ము వెంకటేశ్వర్లు గారు. ఈ యొక్క కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# రెడ్డిపల్లి గ్రామాల్లో దాన్యం

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన. పిఏసిఎస్ చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ

## దళారులను నమ్మి మోసపోవద్దు

గండీడ్ ఏప్రిల్ 20 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం, రెడ్డిపల్లి గ్రామంలో దాన్యం కొనుగోలు కేంద్రాన్ని పిఏసిఎస్ చైర్మన్ గిరమోని లక్ష్మీనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేయబడిన కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు ఏ గ్రేడ్ ధాన్యానికి 2320/- లకు అదేవిధంగా బి గ్రేడ్ ధాన్యాన్ని 2300/- కు కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు క్వింటాలుకు 500/- బోనస్ కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో. పిఏసిఎస్ చైర్మన్ గిరమోనీ లక్ష్మీనారాయణ. రెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భగవంతు రెడ్డి. రఘు రామ్ రెడ్డి. బీస్ కృష్ణారెడ్డి. జి.మాధవరెడ్డి. జి.రవీందర్ రెడ్డి. ఎం.రవీందర్ రెడ్డి. సెల్ ఫోన్ సాయిలు. లక్ష్మారెడ్డి మున్నూరు మహేష్. గాజుల చెన్నప్ప. పిఏసిఎస్ సీ ఈ ఓ. ఆశన్న. పిఏసిఎస్ సిబ్బంది ఖజా రాములు రైతులు తదితరులు పాల్గొన్నారు







## నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలి

## జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం

వలిగొండ ఏప్రిల్ 20 ప్రజా గొంతుక ప్రతినిధి



మండల కేంద్రంలో ఆదివారం నాయి బ్రాహ్మణ సమావేశం రాచమల్ల తిరుపతయ్య అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం జిల్లా ఉపాధ్యక్షులు నాగెల్లి వలి పాల్గొని వారు మాట్లాడుతూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన నాయి బ్రాహ్మణుల సంక్షేమానికి 30 కోట్లు 100 కోట్లు విద్యుత్ బకాయి సబ్సిడీకి ప్రవేశపెట్టింది ఈ బడ్జెట్ ఏ మూలానికి సరిపోదని నాయి బ్రాహ్మణులకు మహిళ వృత్తిదారులకు 500 కోట్లు కేటాయించాలని కరోనా వచ్చినప్పటినుండి ఇప్పటివరకు వృత్తి నడవక నాన్న ఇబ్బందులు పడి మా వృత్తిలోనికి కార్పొరేట్ సెలూన్లు రాకుండా అడ్డుకట్ట వేయాలని మాకు జీవో ఇవ్వాలని మా సంక్షేమానికి మా అభివృద్ధికి రుణాలు ఇవ్వాలని పెండింగ్ లో ఉన్న ఉచిత విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించాలని భారీగా నష్టపోతున్న నాయి బ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని ఇండ్లు లేని పేదలకు ఇల్లు కట్టించి ఇవ్వాలని ప్రభుత్వం మాకు ఇంకా 500 కోట్లు కేటాయించాలని అంతేకాకుండా వృత్తి శిక్షణ మహిళలకు బ్యూటీ పార్లర్ శిక్షణ ఇవ్వాలని గత ప్రభుత్వం బీసీ బందు కింద లక్ష రూపాయలు వృత్తిదారులు అందరికీ ఇవ్వలేదని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం నాయి బ్రాహ్మణులను గుర్తించి రాజీవ్ యువ వికాస్ పథకంలో నాయి బ్రాహ్మణులను గుర్తించాలని 50 సంవత్సరాలు నిండిన వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వ హాస్టల్లో హాస్పటల్లో పోలీస్ శాఖలో ఉద్యోగాలు భర్తీ చేయాలని దేవస్థానం కళ్యాణకట్టలో పనిచేస్తున్న నాయి బ్రాహ్మణులను పర్మిట్ చేయాలని తెలంగాణ ప్రతి ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్ లో బార్బర్ షాప్ నెలకొల్పాలని గ్రామీణ పట్టణ ప్రాంత నాయి బ్రాహ్మణులకు రక్షణ కల్పించాలని నాయి బ్రాహ్మణలు కు ప్రత్యేకంగా ఐడి కార్డు ఇవ్వాలని కోరారు అదేవిధంగా జూన్ నెలలో అన్ని మండలాలలో గ్రామాలలో నూతన కమిటీలను ఎన్నుకోవాలని ఆగస్టులో జిల్లా కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు అనంతరం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాయి బ్రాహ్మణ సంఘం తరపున సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నాగేల్లి రాములు పట్టణ అధ్యక్షులు నాగేల్లి పాండు నాగేల్లి కృష్ణ నాగేల్లి నగేష్ కడారి దయాకర్ నాగలి ప్రభాకర్ రాచమల్ల విజయ్ జంపాల భార్గవ్ రాచమల్ల ప్రభాకర్ రాచమల్ల మహేష్ జంపాల మధు రాచమల్ల వినోద్ నాగేల్లి భాను ప్రజ్ఞాపురం విగ్నేష్ రాచమల్ల ఉమాపతి దడిపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు





## సేవా మూర్తులు ఈ యువకులు రోడ్డు కుఅడ్డుగా

### పడిపోయిఉన్న వృక్షలనుతొలగించిన సామజిక సేవకులు.

మద్దికుంట గ్రామానికి చెందిన. యువకులు. సామాజిక సేవకులు. పెద్దబోయిన. సురేష్. దాకి. భూమయ్య అలియాస్. భూమేష్.ఆపదలో ముందుడే యువకులు. మద్దికుంట. గ్రామ యువకులు.సురేష్. భూమేష్. ముత్యాల చంద్ర కాంతు కుటుంబం ను కూడా అందరం కలిసి ఆదుకుందాము



ప్రజాగొంతుక. కామారెడ్డి/రామారెడ్డి. ప్రతినిధి కరుణాకర్

కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలము. ఇసన్నపల్లి. మద్దికుంట గ్రామాల బిటి. రోడ్డు. గత కొన్ని రోజుల క్రితం. వర్షం. కురవడం వల్ల. అతి వేగమైనా ఈదూరు గాలులు విచడంతో చెట్లు విరిగి రోడ్డు పై పడడంతో ప్రయాణికులకు పాదాచారులకు ఇబ్బంది కలగడం వీళ్ళ ద్రుష్టి కి రావడం. గ్రామం లో. ఎవరు పట్టించుకోకపోవడంతో. సురేష్. భూమయ్య. ప్రజా గొంతుక. న్యూస్ తరుపున అభినందనలు తెలిపారు.

## వేసవి మానవతానికి మార్గం చలివేంద్రంమాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు

### "దాహం తీర్చడమే మానవత ధర్మం" షాద్‌నగర్‌లో సేవా కార్యక్రమం

### . కొండ మల్లేష్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన అంజయ్య యాదవ్

### వేసవిలో త్రాగునీటి కోసం చలివేంద్రం ప్రజల అభినందనలు



షాద్‌నగర్, ఏప్రిల్ 20(:ప్రజా గొంతుక న్యూస్ )
"మనిషికి దాహం తీర్చడమే మానవత ధర్మం" అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. శనివారం షాద్‌నగర్ సర్కార్ దవాఖాన వద్ద బీఆర్ఎస్ నాయకుడు కొండ మల్లేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అంజయ్య యాదవ్, వేసవి కాలంలో సాధారణంగా తక్కువ ఖర్చుతో అధిక మానవతాన్ని చాటే మార్గం చలివేంద్రం ఏర్పాటు చేయడమేనని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పాదచారులు, దవాఖానకు వచ్చే రోగులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే పెద్ద సేవ అని అన్నారు."ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా సామాజిక సేవలో భాగస్వాములవ్వాలి. ఇది మన మానవతను ప్రతిబింబించే మార్గం," అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కొండ మల్లేష్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణ రెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజ్, కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కానుగు ఆనంతయ్య, నాయకులు చెట్ల జంగయ్య, రంగంపల్లి ఆంజనేయులు, మంగ శ్రీశైలం, పిట్టల మల్లేష్, జర్పుల సుధాకర్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## వినియోగదారుల మన్ననలను పొందాలి



ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 20)సూర్యాపేట:
నాణ్యమైన సేవలను అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని సూర్యాపేట పట్టణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బోనాల రవీందర్,జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర రావు లు తెలిపారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రం లోని ఖమ్మం రోడ్డులో భారత్ పెట్రోలియం బంక్ పక్కన, జివిఆర్ కాంప్లెక్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీలక్ష్మి వెంకటేశ్వర టైర్ల ఏజెన్సీ షాపును వారు ప్రారంభించి మాట్లాడారు. వినియోగదారుల నమ్మకం పొందినప్పుడే ఏ వ్యాపారమైన వృద్ధి చెందుతుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. టీవీఎస్ కంపెనీ మేనేజర్ మెహతా సందీప్ కుమార్ మాట్లాడుతూ మీ వాహనాలకు అధిక కాలం తో పాటు మన్నికకు మా టీవీఎస్ టైర్లు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఎన్నో ఏళ్లుగా టీవీఎస్ కంపెనీ ప్రజల మన్ననలు పొందుతుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ సభ్యులు బండారు రాజా, సుధా బ్యాంకు డైరెక్టర్ కక్కిరేణి చంద్రశేఖర్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు నరేంద్రుని విద్యాసాగర్ రావు, కొత్త మల్లికార్జున్, తప్పీ గాంధీ, గోపారపు రాజు,ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మిడి అశోక్, అడ్వకేట్ నారాయణ పిచ్చిరెడ్డి, సూర్యాపేట టీవీఎస్ షోరూం డీలర్ కర్నాటి నాగేశ్వరరావు, గుడిపాటి రమేష్, వంగవీటి ప్రసాద్, జిల్లా ఆర్యవైశ్య మహాసభ సహాయ కార్యదర్శి పేరూరి అశోక్ కుమార్, ఉపేందర్, నిర్వాహకులు వంగవీటి భరత్ కుమార్, భవాని తదితరులు పాల్గొన్నారు.






## ఏసుప్రభు ప్రార్థన మందిరం

### శంకుస్థాపన కార్యక్రమంలో

### ఎమ్మెల్యే శ్రీపాయవెంకటేశ్వర్లు గారికిఘనస్వాగతంపలికినక్రైస్తవులు

ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,
తేదీ 20 -4. 2025 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక సుందరయ్య నగర్ లో నూతన ఏసుప్రభు ప్రార్థన మందిరం శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి విచ్చేసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారు.



## కొనుగోలు కేంద్రాలను

## ప్రారంభించిన చింతల వెంకటరామిరెడ్డి.


శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 20: మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని కొంతాన్ పల్లి, ఉసిరిక పల్లి మరియు పెద్ద గొట్టిముక్కుల గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన శివంపేట మండల పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ మరియు వరి ధాన్యం కొనుగోలు సెంటర్ ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, పాక్స్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ బల్వంత్ రెడ్డి,పాక్స్ డైరెక్టర్ వీరేశం, ఆకులశ్రీనివాస్,కృష్ణారావుమోహన్ రెడ్డి, సత్తా గౌడ్, హనుమంత్ రెడ్డి, ప్రవీణ్ ముదిరాజ్, శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు, గ్రామాల రైతులు, మరియు సివిఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ 9వ వార్డులో పార్కులో

## సిమెంట్ బెంచ్‌ల ఏర్పాటు



షాద్‌నగర్, ఏప్రిల్ 20(ప్రజా గొంతుక న్యూస్)షాద్‌నగర్ పట్టణ 9వ వార్డులోని మల్లికార్జున కాలనీలో పార్కులో సీనియర్ సిటిజన్స్ కోసం సిమెంట్ బెంచ్‌లను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ 9వ వార్డు ఇంచార్జ్ గోదా మాధవులు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సీనియర్ సిటిజన్స్కు కూర్చోవడానికి వసతి కల్పించాలన్న వారి కోరిక మేరకు ఈ ఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ,ప్రజల అవసరాల కోసం మాధవులు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం. కాలనీవాసులతో ముఖాముఖి చర్చ ద్వారా వారి సమస్యలను తెలుసుకున్నాం. వాటి పరిష్కారానికి అవసరమైన సహకారం అందిస్తాను," అని చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాలనీలోని వయోవృద్ధులను శాలువాలతో సత్కరించారు. సిమెంట్ బెంచ్‌లను ఉచితంగా అందించిన మాధవులు యాదవ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. "మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ప్రజలకు అందుబాటులో ఉండాలి. ప్రజలు కూడా మాధవులకు పూర్తి సహకారం అందించాలి," అని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్, మంగులాల్ నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, కృష్ణారెడ్డి, దంగు శీను, కేకే కృష్ణ, కుప్పునూరు ప్రవీణ్, మాణిక్యం, ఆకుల వీరేశం, గంగమని సత్తయ్య, వెంకటేశ్ యాదవ్, శ్రీధర్ గౌడ్, సందీప్ గౌడ్, రంజిత్, అక్షయ్, మాజీ ఎంపిటీసీ రజిత, జయ, శ్రీకాంత్, షాబాద్ మల్లేష్, పాండు, చౌదూరు మాధవరెడ్డి, విజేందర్ రెడ్డి, గుర్రంపల్లి మల్లేష్, ఆగిరి శ్రీనివాస్, పురుషోత్తం, విట్యాల జగన్, లాలాపేట మధుసూదన్ రెడ్డి, ఎల్లంపల్లి రాజు, ఫోటో స్టూడియో వెంకటేష్, ప్రతాప్ రెడ్డి, రమేష్, టైలర్ రాము, బోయ ఆంజనేయులు, గణేష్ తదితరులు పాల్గొన్నారు. 9వ వార్డులోని మల్లికార్జున కాలనీతో పాటు ఇతర కాలనీలనుంచి కూడా ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.





## అయ్యప్ప స్వామి దేవాలయం

### ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

#### శబరినగర్ అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 20)సూర్యాపేట: సూర్యాపేట అయ్యప్ప స్వామి దేవాలయం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని శబరి నగర్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం అధ్యక్షులు బెలిదే శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో బాటసారులు, ప్రయాణికులు, భక్తుల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించుటకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన చలివేంద్రములో వారంలో ఆరు రోజుల పాటు మంచి నీటిని, ప్రతి బుధవారం మజ్జిగను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నెలలో ఒక ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, ఒక నిరుపేద విద్యార్థికి ఉచిత విద్యను అందించేందుకు కూడా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు భక్తులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు సముద్రాల రామకృష్ణ శర్మ, కార్యదర్శి ఎల్గూరి రాంబాబు గౌడ్, కోశాధికారి బచ్చు శ్రీనివాస్, ఆలయ గురుస్వామి గొట్టేముక్కల శ్రీనివాసరెడ్డి, అన్నదాన నిర్వహణ కమిటీ చైర్మన్ సంకురుశెట్టి చంద్రశేఖర్, అన్నదాన నిర్వహణ కమిటీ కన్వీనర్ జటంగి రవి యాదవ్, ఆడిట్ కమిటీ సభ్యులు మట్టపల్లి రాధాకృష్ణ, శ్రీపాద భాస్కర చారి, కమిటీ సభ్యులు మారంసాయి వెంకటేశ్వరరావు, జెపిటి గురుస్వామి, పొలా రాధాకృష్ణ, సంకురుశెట్టి పరమేష్, మిర్యాల సంపత్ కుమార్ ,రాచర్ల వెంకటేశ్వర రావు, పాల్వాయి రవీందర్, బికే రాజు, మనసాని రామ్మూర్తి, మనసాని నాగేశ్వరరావు,వేమిశెట్టి మధు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ అధ్యక్షులు

## ఎల్ జగదీశ్వర్ ఆధ్వర్యంలో మండల కమిటీ...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా గొంతుక ): గద్వాల జిల్లా ఎర్రవల్లి మండల కేంద్రంలో జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎరవల్లి మండల మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య నాయకురాలు జయలక్ష్మి హాజరు కావడం జరిగింది. తదుపరి బిజెపి మండల అధ్యక్షులు జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ మన భారతదేశంలో ముచ్చటగా మూడోసారి కాశయ జెండా ఎగరవేయడం జరిగింది వందల సంఖ్యలో ప్రజలకు సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతి లేకుండా మంచి పాలన అందిస్తున్న వ్యక్తి మన ప్రియతమ నేత దేశ ప్రధాని నరేంద్ర మోడీ జీ గారు అందుకే నేడు దేశంలో స్వచ్ఛందంగా ఏ పార్టీకి లేని ఆదరణ భారతీయ జనతా పార్టీ కి సభ్యత్వాలు తీసుకోవడానికి ప్రజలే ముందుకు వస్తున్నారు అని అన్నారు. అందుకే మన దేశంలో 18 కోట్ల సభ్యత్వాలు కలిగిన పార్టీ భారతీయ పార్టీ దేశంలో ఒక సామాన్య కార్యకర్తను కూడా ఒక ముఖ్యమంత్రి స్థాయిని చేసే పార్టీ భారతీయ జనతా పార్టీ ప్రపంచ దేశాలతో పోటీపడి భారతదేశం కూడా ఆర్థికంగా 5వ స్థానంలో ఉన్నది కాబట్టి భారతీయ జనతా పార్టీ సామాన్య ప్రజలకు మంచిపాలన అందిస్తుంది అని ఆయన అన్నారు.

## ఆర్థిక సహాయాన్ని అందజేసిన

## ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 20: మెదక్ జిల్లా. శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామంలో కీర్తిశేషులు మంగలి మల్కయ్య గారి కుమారుడు మంగలి శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కావడంతో కాలు ఫ్రాక్చర్ అవడం జరిగింది. మెడికల్ ట్రీట్మెంట్ గురించి ఆర్థిక సహాయం అందజేసిన బీసీ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ తన సొంత డబ్బులు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు బండారి వెంకటేష్, ఉపాధ్యక్షులు యాదగిరి, బండారి నాగేష,బండారి శ్రీనివాస్, తదితరులు పెద్దలు పాల్గొన్నారు.



## ఈస్టర్ పండుగ

## శుభాకాంక్షలు తెలిపినఎమ్మెల్యే...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా గొంతుక): గద్వాల జిల్లా కేంద్రంలోని యం.బి చర్చి యందు ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి క్రైస్తవ సోదరులకు ఈస్టర్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఎమ్మెల్యే మాట్లాడుతూయేసుక్రీస్తు ప్రపంచ మానవాళి శాంతిని కోరుకున్నాడని యేసుక్రీస్తు ప్రవచనాల వల్ల మానవాళి శాంతి, దయను, సాటి మనుషుల పై ప్రేమను కలిగి ఉండాలని యేసు సూక్తులను గుర్తుచేశారు.దేవుని ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రంలో గద్వాల నియోజకవర్గం వ్యవసాయం ,పాడి పరిశ్రమలు సకాలంలో వర్షాలు కురిసి రైతులకు రెండు పంటలకు నీరు అందించే విధంగా ఆ దేవుని కృప తో ప్రజలందరూ సుఖసం తోషాలతోఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, ఆలయం కమిటీ డైరెక్టర్ వెంకటేష్,మాజీ కౌన్సిలర్స్ మురళి , శ్రీను, మాజీ సర్పంచ్ మజీద్, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, రామాంజనేయులు, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటు.. చెట్టు కింద ఉన్న ఆవు మృతి



కేశంపేట, ఏప్రిల్ 20(ప్రజా గొంతుక న్యూస్)కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం జరిగిన అకస్మాత్తుగా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం ఓ పాడిరైతు జీవనాధారాన్ని బలితీసుకుంది. గ్రామానికి చెందిన బడక సత్యనారాయణ అనే రైతు పెంచుతున్న పాడి ఆవు పిడుగుపాటుకు గురై అక్కడికక్కడే మృతి చెందింది. మధ్యాహ్నం సుమారు నాలుగు గంటల సమయంలో భారీ వర్షం మొదలైంది. ఆ సమయంలో బడక సత్యనారాయణ తాను సాగుచేసే వ్యవసాయ పొలంలో చెట్టు కింద తన ఆవును కట్టిపెట్టినట్టు తెలిపారు. అయితే ఉరుములు, మెరుపులు అధికంగా ఉండటంతో ఒక్కసారిగా పిడుగు ఆచెట్టు మీదకు పడింది. దాంతో చెట్టు కింద ఉన్న ఆవు తీవ్రమైన విద్యుత్ ఛార్జ్‌కు గురై ఘటనాస్థలంలోనే ప్రాణాలు విడిచింది. మృతిచెందిన ఆవును ఇటీవలే సత్యనారాయణ రూ. 80,000 వెచ్చించి కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. పాడిప్రాణిపై ఆధారపడి కుటుంబం నడిపిస్తున్న ఆయనకు ఇది తీరని నష్టంగా మారింది. "ఈ ఆవు ద్వారా వచ్చే పాల అమ్మకాలు మా ఇంటి జీవనాధారం. ఇప్పుడు అది లేకుండా పోవడంతో మా కుటుంబం గడవడం అసాధ్యంగా మారింది" అని బాధిత రైతు కన్నీటి కణాలతో విన్నవించారు. రైతు బడక సత్యనారాయణ ప్రభుత్వాన్ని, ఉత్సాహవంతమైన దాతలను తనను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. పశువులబీమా, సహాయనిధులు, వ్యవసాయ శాఖ ద్వారా తక్షణ సాయం అందించాలని ఆయన కోరుతున్నారు. తక్షణ సాయం లేకుంటే కుటుంబం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో పడే పరిస్థితి ఏర్పడినదని హితవులు పేర్కొంటున్నారు.



## ఈస్టర్ డే "ఏసు క్రీస్తు పునరుత్థాన పండుగ" వేడుకలో పాల్గొన్న....జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా గొంతక)గద్వాల నియోజకవర్గం జమ్మిచేడు నందు ఎంబి చర్చి మరియు గద్వాల పట్టణంలోని అంబేద్కర్ నగర్ యం.బి.మిస్సా చర్చిలలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై క్రైస్తవ సోదర సోదరీమణులకుఈస్టర్‌పండుగశుభాకాంక్షలుతెలియజేశారు.అనంతరంసంఘపెద్దలుసన్మానించారు..ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ సరితమ్మ మాట్లాడుతూ యేసుక్రీస్తు పునరుత్థానం జరుపుకుంటాము.ఈ పండుగ కొత్త ఆశ మరియు కొత్త ఆరంభాల స్ఫూర్తిని ప్రేరేపిస్తుందని. యేసుక్రీస్తు బోధనలు ప్రేమ మరియు త్యాగం యొక్క మార్గాన్ని అనుసరించడానికి మానవత్వాన్ని ప్రేరేపిస్తాయన్నారు...ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ శారద సురేష్, కో ఆప్షన్ సభ్యులు మరియమ్మ తిమోతి, జమ్మిచేడు ఆనంద్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, డిటిడిసి నర్సింహులు, అల్వాల రాజశేఖర్ రెడ్డి, పాతపాలెం ఆనంద్ గౌడ్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి, జాంపల్లి కవట్రాల వెంకట్రాములు,ఆనంద్ రాజ్, లక్ష్మణ ఆయా సంఘ పెద్దలు తదితరులు ఉన్నారు.

# మునుగోడు మండలంలో అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మ దహనం!

(ప్రజా గొంతుక ప్రతినిధి: ఉప్పరగోని లింగస్వామి:)



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి మీద అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా మునుగోడు మండలంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా కార్యదర్శి పులకరం సైదులు ఆధ్వర్యంలో అద్దంకి దయాకర్ దిష్టిబొమ్మ దహనం చేసి. కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా కార్యదర్శి పుల్కరం సైదులు. మండల ప్రధాన కార్యదర్శి ముగుదల శంభు గౌడ్. బిజెపి మండల ఉపాధ్యక్షులు బలుగూరు కృష్ణ. మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఖమ్మం పార్టీ నరసింహ. యువ మోర్చా మండల ఉపాధ్యక్షులు అంతటి అంజనేయులు. డీజే వైఎం సోషల్ మీడియా కన్వీనర్ జట్టు అనిల్. యువ మోర్చా మండల కార్యదర్శి దోతి శీను. బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బాలపల్లి వెంకన్న. ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి వద్దపల్లి శంకర్. బూత్ అధ్యక్షులు సుర శ్రీశైలం. జూకంటి శంకర్ ఊరుకోండి.బూత్ అధ్యక్షులు చంద్రమౌళి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# చల్లని తల్లి ఆశీస్సులతో చేగూరు గ్రామం సుభిక్షంగా వికసిస్తోంది!

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మైసమ్మ తల్లి పండుగ వేడుకలకు హాజరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ప్రత్యేక పూజలుఆధ్యాత్మిక పండుగల్లో పార్టీలకతీతంగా ప్రజలు ఐకమత్యంగా పాల్గొనడం హర్షణీయం %-% ఎమ్మెల్యే గ్రామ దేవత పూజలు గ్రామ శ్రేయస్సుకు మార్గదర్శకాలు %-% మైసమ్మ ఆలయంలో హారతులు, ఆశీస్సులు

నందిగామ మండలం, చేగూరు(ప్రజా గొంతుక)



గ్రామాల్లో అరిష్టం నివారణ కోసం అనాదిగా వస్తున్న ఆధ్యాత్మిక ఆచార సంప్రదాయాలను పాటిస్తూ నిర్వహించే మైసమ్మ తల్లి పండుగ కార్యక్రమాలు ఉత్సాహంగా, వైభవంగా జరిగాయి. నందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో ఆదివారం జరిగిన వేడుకల్లో షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్తులు ఐకమత్యంగా నిర్వహించారు. మైసమ్మ దేవాలయంలో వేదపారాయణం, మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఎమ్మెల్యే శంకర్ ప్రత్యేక హారతులు సమర్పించి తల్లి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గ్రామ దేవతల పండుగలు రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా మన పూర్వీకుల ఆధ్యాత్మికతను ప్రతిబింబిస్తున్నాయి. ఇలాంటి పండుగలు గ్రామాలలో ఐక్యతను, సాంప్రదాయాలను నిలబెట్టే దిశగా ఎంతో కీలకంగా మారుతున్నాయి. పీడా నివారణ కోసం, గ్రామాల అభివృద్ధి కోసం మన పూర్వీకులు ప్రారంభించిన ఆచారాలు ఇప్పటికీ కొనసాగడం ఎంతో శుభప్రదం."అనంతరం, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ ఆతిథ్యంగా ఎమ్మెల్యే శంకర్ మరియు ఇతర నాయకులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి మండలాల నాయకులు, నందిగామ మండల పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహా యాదవ్, ఇతర మండలాల నేతలు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై మైసమ్మ తల్లి కృపకు నమస్కరించారు. చేగూరులో పండుగ శోభా, ప్రజల ఉత్సాహం, మరియు నాయకుల ఏకతా ఈ మైసమ్మ పండుగను మరింత విశిష్టంగా మార్చాయి.

# అచ్చంపేటలో డైలీ ఫైనాన్స్ దందా వేడెక్కుతోంది!

ఆర్‌బీఐ మార్గదర్శకాలకు తాకట్టు పెట్టి, ప్రజలను దోచుకుంటున్న దళారులు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట పట్టణంలో 'డైలీ ఫైనాన్స్' పేరిట కొన్ని అసాంఘిక శక్తులు ప్రజలను ఆర్థికంగా మోసం చేస్తూ, తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న సంఘటనలు వెలుగులోకి వచ్చాయి. భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) గైడ్‌లైన్స్‌ను తూర్పారబెట్టుతూ, ఎటువంటి అధికారిక అనుమతులు లేకుండానే నిధుల సేకరణ, అధిక వడ్డీ రుణాలు, చిట్టీలు, రియల్ ఎస్టేట్ లావాదేవీలు నిర్వహిస్తున్నారు. ఇతరాయ శాఖల మౌనంతో ఈ చట్టవిరుద్ధ కార్యకలాపాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అత్యధిక వడ్డీలు విధించి, అప్పు తిరగనివ్వలేనివారిపై బెదిరింపులకు పాల్పడుతున్న దళారులు, సామాన్య ప్రజల జీవితాలను అస్తవ్యస్తం చేస్తున్నారు. "ఇలాంటి మోసపూరిత కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని, ప్రజల హక్కులను కాపాడాలి" అని స్థానికులు కోరుతున్నారు. కాగా, సంబంధిత అధికార యంత్రాంగం మాత్రం ఇంకా నిద్ర మత్తులోనే ఉందని, ఈ మౌనమే అక్రమాలకు పునాదిగా మారుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వెన్నెల రెస్టారెంట్ బ్యాంక్ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్20( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోని భీమ్ నగర్ నందు వెన్నెల రెస్టారెంట్ %౮% బ్యాంక్ హాల్ ను ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగాఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.వెన్నెల రెస్టారెంట్ బ్యాంక్ హాల్ ను ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే హోటల్ ను పరిశీలించడం జరిగింది . హోటల్ యజమాని ఎమ్మెల్యే గారికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు .ఎమ్మెల్యే నాయకులతో కలిసి నూతన హోటల్లో భోజనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ బంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గద్దం కృష్ణారెడ్డి పటేల్ ప్రభాకర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మురళి నాగిరెడ్డి, శ్రీను, పూడూరు కృష్ణ, నాయకులు సాయి శ్యామ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి రామాంజనేయులు, నరేందర్ రెడ్డి. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికై పదవి ప్రమాణ స్వీకారం చేసిన ధోతి నారాయణ కు సన్మానం!

( ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి : ఉప్పరగోని లింగస్వామి:)



చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికై పదవి ప్రమాణ స్వీకారం చేసిన దోటి నారాయణకు పులిపలుపుల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు వారి స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోలి లింగయ్య. గోలి హుస్సేన్. గోలి లింగస్వామి. గోలి సతీష్. గోలి స్వామి. గోలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు,

# గ్రామ పంచాయతీకి ట్రాక్టర్ ట్రాలీ అందజేత.

శివంపేట. (ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 20:





మెదక్ జిల్లా. శివంపేట మండలం,గూడూరు గ్రామపంచాయతీకి ట్రాక్టర్ ట్రాలీని అందించిన ప్రముఖ సంఘ సేవకులు, హైకోర్టు సీనియర్ న్యాయవాది, ప్రసాద్ గౌడ్ చారిటబుల్ ట్రస్ట్, అశోక్ గౌడ్ ఎడ్యుకేషనల్ సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ జిన్నారం పెద్దగోని శివకుమార్ గౌడ్ -రమాదేవి దంపతులు సొంత నిధులు రూ. 1.50 లక్షలతో తయారు చేయించిన ట్రాక్టర్ ట్రాలీని గూడూరు గ్రామపంచాయతీకి ఆదివారం బహూకరించారు. శివకుమార్ గౌడ్ దంపతులు గ్రామానికి సొంత నిధులతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచి స్వరాజ్యలక్ష్మి, న్యాయవాది శ్రీనివాస్ గౌడ్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చేతిరాళ్ళ పోటీల ప్రారంభం..

ముఖ్యఅతిథిగా హాజరైన గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి,బి.బాసు హనుమంతు నాయుడు. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెరగ్రామంలో శ్రీశ్రీశ్రీ దిగంబర స్వామి జాతర సందర్భంగా నిర్వహించిన చేతిరాళ్ళ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై, కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అంతక ముందు,గ్రామస్తులు వారిని పెద్ద ఎత్తునస్వాగతంపలికారు.అనంతరం,పార్టీనాయకులు,గ్రామస్తులతో కలిసి బాసు హనుమంతు నాయుడు కొద్ది సేపు చేతిరాళ్ళ పోటీలను వీక్షించారు... ఈ కార్యక్రమంలో అంగడి బస్వరాజు,నూర్ పాషా,%ఖీం% వెంకటేష్,బాసు గోపాల్,ఎస్.రాము నాయుడు,రాయపురం వీరేష్,బాసు బొజ్జయ్య నాయుడు,కరెప్ప,హనుమంతు,ఈరన్న,నల్ల గట్టు రాముడు, మరియు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ తిమ్మప్ప స్వామి కి వెండి వితరణ

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా గొంతుక):



ఆది శిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయానికి రాయచూరు జిల్లా మటమారి గ్రామానికి చెందిన కీర్తిశేషులు వెంకట్రావు కులకర్ణి జ్ఞాపకార్థం ఆయన సతీమణి వినోదా భాయ్ వారి కుమారులు 250 గ్రాముల వెండిని స్వామివారికి బహూకరించారు. ఆదివారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈఓ సత్యచంద్రారెడ్డికి అందజేశారు. అనంతరం వారికి స్వామివారి శేష వస్త్రము బహుకరించారు.



## తొగరు చెన్నారెడ్డి గారి తల్లి గారైన తొగరు విజయమ్మ గారి సంవత్సరీకం కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 20 ఏప్రిల్ 2025.

చెన్నారావుపేట మండలం, ఝల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తొగరు చెన్నారెడ్డి గారి తల్లి గారైనా తొగరు విజయమ్మ గారి సంవత్సరికం కార్యక్రమం లో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి . వారితో మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ , పెండెం రామానంద్ , నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కన్నీటి భాద..!

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



మిరప భాద గాటెక్కింది ఎన్నో ఆశలు ఎన్నో భ్రమలు..రైతు కన్నీటి భాదలు ఎరుపెక్కయ్..ఎర్రగా మారిన కన్నీటి హృదయం అప్పుల తో సతమతం అవుతుంది...కుటుంబ ప్రయాణం కన్నీటి సంద్రం లో పడవలా ఈదుతుంది..గట్టు చేరాక ముందే జీవితం మధ్యలోనే ఆగిపోతుంది..కౌలు రైతు కుబేరుడుగా మారకముందే కుబేలుడు అవుతున్నాడు..పంట లేక కాదు..దిగుబడి లేక కాదు..గిట్టుబాటు ధర లేక..పున్నమి చంద్రుడుల కనిపించే ఆ రైతు కు గ్రహణం పట్టబోతుందా...రైతే రాజు అనే మాట మిర్చి ధరకు ఇంకా ఎక్కడ కన్పించదు కాబోలు...!తంగెళ్ళపల్లి శంకరా చారి (కవి, రచయిత )



## సోమవారం ప్రజావాణి రద్దు.

జిల్లాకలెక్టర్,బి.ఎం.సంతోష్.
ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 20. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి.

ప్రజాసమస్యలపరిష్కారంకోసం,ప్రతిసోమవారంనిర్వహించేప్రజావాణి కార్యక్రమాన్నిరద్దుచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్ ఒక ప్రకట లో తెలిపారు.

జిల్లాలో ఏప్రిల్29.2025 వరకుభూభారతిచట్టంపై(13)మండలాల్లోఅవగాహనసదస్సులునిర్వహిస్తున్నందున ఏప్రిల్ 21న(సోమవారం)ప్రజావాణికీ భూసమస్యలపై, వ్యక్తిగత విషయాలను ఫిర్యాదుచేయడానికి వచ్చే ఫిర్యాదుదారులు ఎవరు కూడ గద్వాల జిల్లా సమీకృత భవనం నకు(కలెక్టర్,కార్యాలయం) నకు రావొద్దని కలెక్టర్ బి ఎం సంతోష్ తెలిపారు.

## ఇందిరా మహిళ శక్తి కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ఎలిగేడు



ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో ఇందిరా మహిళ శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ స్కూల్ డ్రెస్ లో టైలరింగ్ కేంద్రాన్ని ఆదివారం ఎమ్మెల్యే విజయ రమణారావు ప్రారంభించారు వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళా సంక్షేమాన్ని గత ప్రభుత్వంలో ఏ నాయకుడు గానీ పట్టించుకోలేదని అని అన్నారు మహిళల ను కోటీశ్వరులు చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఫ్రీ బస్ అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండగ సందర్బంగా లూథరన్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన మాజీ కౌన్సిలర్ ..శిరీష మోహన్ నాయక్


(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి) షేక్ షాకీర్ నాగార్జున సాగర్ నియోజక వర్గం ఏప్రిల్:20



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ లో లూథరన్ చర్చ్ పాస్టర్ ఎడ్ల రాజేశ్వరరావు పిలుపుమేరకు చర్చ్ లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా శిరీష మోహన్ నాయక్ మాట్లాడుతూ మానవాళికి శాంతిసందేశం అందించేందుకు,సత్యం గొప్పతనాన్ని వివరించేందుకు యేసుక్రీస్తు తిరిగి జన్మించిన పర్వదినం ఈస్టర్ పండుగ అనీ తెలియజేస్తూ క్రైస్తవ మిత్రులందరికీ ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లూథరన్ చర్చ్ పాస్టర్ రాజారావు సంఘ సభ్యులు పిల్లి శ్రీనివాస్,జి. కోటేశ్వరరావు,ఎడికే ప్రసాద్ , వినోద్ కుమార్ గారు,నాగార్జున ,దేగల శిరోమణి,కోరే ప్రేమ్,ప్రియాంక,సునీత,నవరత్నకుమారి మరియు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి నూతన పుష్ప అలంకరణ భవ్యశ్రీ ని ఆశీర్వదించిన వివిధ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



నగరంలోని 14వ డివిజన్ ఎస్సార్ నగర్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు కేతిరి రాజశేఖర్ కూతురు భవ్య శ్రీ కి పుష్పరాజ్ ఫంక్షన్ హాల్ లో నూతన ఫల పుష్పాలంకరణ కార్యక్రమం జరిగింది.ఆశీర్వదించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్,మచ్చర్ల స్టాలిన్,సౌరం అభిలాష్,టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గంద్రతి భాస్కర్,బిజెపి నాయకులు ముదుసు నరసింహ,ఎండి సలీం,ఎన్టీఆర్ నగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపెల్లి యాదగిరి,బావడ్ల పెల్లి కిరణ్ కుమార్ వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు




గుర్రంపోడు మండలం సుల్తాన్ పురం గ్రామ వాస్తవ్యులు ఏలు కొండ శ్రీనయ్య-అలివేలు దంపతుల కుమారుడు తిరుమలేష్-శివాని ల వివాహ మహోత్సవం ఆదివారం కొండమల్లేపల్లి జనప్రియ గార్డెన్స్ ఫంక్షన్ హాల్ నందు జరిగినది.ఈ వివాహ మహోత్సవానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సుల్తాన్ పురం మాజీ సర్పంచ్ రంగమ్మ చంద్రమౌళి,మాజీ వార్డు మెంబర్ యాదయ్య,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈస్టర్ పండుగ సందర్భంగా
### వికలాంగులకు అరటి పండ్లు పంపిణీ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



ఈస్టర్ పండుగ సందర్భంగా తక్కలపల్లి అరవిందరావు(యూ ఎస్ ఏ)అదేశాల మేరకు ఉదయం ప్రభుత్వ వికలాంగుల బాలికల వసతి గృహమునందు అరటిపండ్లు పంచడం జరిగింది.కరుణాపురం నందు పేద ప్రజలకు అరటి పండ్లు పంచడం జరిగింది.ఈ సందర్భంగా అరవిందరావు మాట్లాడుతూ.... ఈస్టర్ సందర్భంగా క్రైస్తవులందరికీ ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండె పరమేష్,గుండె మోహన్,మునిగాల సాంబరాజు,మునిగాల ప్రవీణ్,ఆరూరి ఉదయ్,వీరి ఆధ్వర్యంలో పంచడం జరిగింది.కరుణాపురం కరుణానిధి ఆశ్రమంలో కూడా పంచడం జరిగింది.



## చిన్నారి భూక్యా అనిల్ కి నివాళులు అర్పించి, తన కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 20 ఏప్రిల్ 2025.

చెన్నారావుపేట మండలం, పుల్లయ్యబొడు గ్రామానికి చెందిన భూక్యా జ్యోతి -వెంకన్న ల కుమారుడు భూక్యా అనిల్(10) గత వారం రోజుల కిందట ,లారీ కింద పడి మరణించాడు. విషయం తెలుసుకున్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి , ఆ చిన్నారి చిత్ర పటానికి పువ్వులు వేసి నివాళులు అర్పించి,తన కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు : మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ సిద్దేన రమేష్, తప్పేట రమేష్,అమీరొద్దిన్,మజ్జిగ రాంబాబు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బండి హరీష్, మహమ్మద్ ఆసిఫ్, అంబాల రంజిత్ కూమార్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉరుము మెరుపులతో కూడిన వర్షానికి రెండు ఎద్దులు మృతి.

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 20 జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి.

జోగులాంబగద్వాలజిల్లాఐజమండలంచిప్పదొడ్డి గ్రామంలో ఆదివారం సాయంత్రం5.00గంటలసమయంలోఉరుములుమెరుపులకారణంగాకురిసినభారీవర్షానికిరెండుఎద్దులుచనిపోయినాయి.వీటివిలువసుమారుగారూ1,20,000.చేతికిందిఎద్దులుమృతిచెందడం పట్ల రైతు లబోదిబోమంటున్నాడు.ప్రభుత్వంఆర్థికసహాయంఅందించాలనిరైతువేడుకుంటున్నాడు

## ధాన్యం కొలుగొను కేంద్రాన్ని ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంటవిజయ రమణారావు

ప్రజా గొంతుక ఎలిగేడు

ఎలిగేడు మండలం ధూళికట్ట గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహర సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన మేనిఫెస్టో ప్రకారం రైతులకు యాసంగికి 500 బోనస్ ఇస్తుందని గత ప్రభుత్వంలో ఏ రైతుకు కూడా బోనస్ కానీ వివిధ రకాల రైతులకు ఆదాయం సమకూర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో దూళికట్ట సింగిల్ విండో చైర్మన్ వేణుగోపాలరావు ఎల్ఈడి సింగిల్ విండో చైర్మన్ విజయ్ భాస్కర్ రెడ్డి డైరెక్టర్ రమేష్, బాబు సుధాకర్ రెడ్డి సంతోష్ రావు అమ్ముల రమేష్ వెంకటేశ్వరరావు రామన్ రావు పర్సనల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...





# లక్ష్మీ ఎలక్ట్రానిక్స్ నూతన షాప్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన..

.– బిజెపి యువ నాయకురాలు డికె. స్నిగ్ధా రెడ్డి...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేంద్రంలో గాంధీ చౌక్ ఆంధ్ర బ్యాంకు ఎదురుగా ఉన్న షాపును ప్రారంభించిన డి.కె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ..ఈ వ్యాపారం దిన దినాభివృద్ధి చెందాలని ప్రజలకు నాణ్యమైన వస్తువులు అందిం చాలని షాప్ యజమాని రజక నరసింహులు కు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, రాష్ట్ర కౌన్సిల్ మేంబర్ బండల వెంకట రాములు,అక్కల రమాదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే, జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు మిర్జపురాం వెంకటేశ్వర రెడ్డి,జిల్లాఐటీ సెల్ కన్వీనర్ చిత్తారి కిరణ్,బిజెపి నాయకులు ఢిల్లీ వాలా క్రిష్ణ, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# ఏ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాగర్ సర్కిల్ పోలీస్ శాఖ సిబ్బంది కి కార్పొరేట్ ట్రైనర్ చే వ్యక్తిత్వ వికాస నైపుణ్యం పై సెమినార్ నిర్వహణ

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: ఏప్రిల్:20





వృత్తిపరమైన విజయాలు సాధించడానికి వ్యక్తిత్వ వికాసం దోహదపడుతుంది – ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్వ్యక్తిత్వ వికాసమే సామాజిక వికాసం – సి ఐ శ్రీను నాయక్లినాగార్జునసాగర్ నియోజకవర్గంసాగర్ సర్కిల్ పరిధిలోని సాగర్,తిరుమలగిరి సాగర్ మరియు పెద్దవూర పోలీస్ స్టేషన్ సిబ్బంది కి సాగర్ సిఐ శ్రీను నాయక్ సహకారంతో ఏ కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో "ట్రైన్ యువర్ టంగ్" అనే వ్యక్తిత్వ వికాస కార్యక్రమన్ని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు విజయ్ జదుపతి సాగర్ పోలీస్ స్టేషన్ లోని మీటింగ్ హాల్ లో నిర్వహించడం జరిగినది.ట్రైనర్ విజయ్ పోలీస్ సిబ్బంది కి వివిధ వ్యక్తిత్వవికాస అంశాలగు పాజిటివ్ ఆటిట్యూడ్, కమ్యూనికేషన్, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, బాడీ లాంగ్వేజ్ మొదలగు వాటి పైన సెమినార్ ఇచ్చి సిబ్బంది తో ఆక్టివిటీస్ చేయించడం జరిగినది.సాగర్ సిఐ శ్రీను నాయక్ సెమినార్ ని ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి వారి వృత్తిలో ఉత్తమ ప్రతిభ కనబర్చడానికి వ్యక్తిత్వ వికాసం ఎంతో అవసరం అని, సాగర్ నియోజకవర్గం లో నిరుపేద యువతకి, నిరుపేద వర్గాలకి, సామాజిక మార్పు కై ఎన్నో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హైకోర్టు అడ్వకేట్ కట్టెబోయిన అనిల్ కుమార్ సేవలు అభినందనీయం అని కొనియాడారు.ఏ కేఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్ మాట్లాడుతూ వృత్తిపరమైన విజయాలు సాధించడానికి వ్యక్తిత్వ వికాసం దోహదపడుతుంది అని ఈ కార్యక్రమాని సద్వినియోగం చేసుకునందుకు పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ట్రైనర్ విజయ్ జదుపతి, ఏ కే ఫౌండేషన్ చైర్మన్, హై కోర్ట్ న్యాయవాది కట్టెబోయిన అనిల్ కుమార్, సాగర్ సిఐ శ్రీను నాయక్, ఎస్ఐ సంపత్, తిరుమలగిరిసాగర్ ఎస్ ఐ వీరశేఖర్, పెద్దవూర ఎస్ఐ వీరబాబు, ఎ ఎస్ ఐ లు, హెడ్ కాన్స్టేబుల్స్, కాన్స్టేబుల్స్, హోం గార్డ్స్ మరియు వివిధ సిబ్బంది సభ్యులు,ఏ కే ఫౌండేషన్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కందెన జంగమ్మ మృతి నేతల ఆర్థిక సాయంతో మానవత్వానికి నిలువెత్తిన నిదర్శనం

షాద్‌నగర్, ఏప్రిల్ 20 (ప్రజా గొంతుక ప్రతినిధి):



రంగారెడ్డి జిల్లా శాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన కందెన జంగమ్మ (65) అనారోగ్యంతో శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. ఆమె మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సామాజికంగా చురుకైన పాత్ర పోషించిన జంగమ్మ మృతి పట్ల ప్రజలు, బంధువులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు ఆమె కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందించారు. మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వర్గాల లక్ష్మీనారాయణ రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు..అలాగే బిఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామ నాయకులు, కార్యకర్తలు కలసి రూ.6,000 ఆర్థిక సాయం అందజేశారు. వారి కుటుంబం ఒంటరిగా అనిపించుకోకూడదు. మేమంతా వారి వెంటే ఉన్నాం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు.మాజీ సర్పంచ్ సావిత్రి బాలరాజు గౌడ్,,మాజీ ఉపసర్పంచ్ పంది రామిరెడ్డి,,మాజీ ఎంపీటీసీ యాదయ్య,నాగిళ్ల,గోస్క నరసింహ,లాలమోని శ్రీరాములు,,గోస్కి ఆంజనేయులు,నాగిళ్ల బాలయ్య,కుమ్మరి యాదయ్య,చాపల జంగయ్య,లాలమోని శ్రీను,నాగిళ్ల బాలస్వామి,దాసరి నరసింహ,పోగుల మల్లేష్,దాసరి రవి,టీఆర్ఎస్ యువజన అధ్యక్షులు పురుషోత్తం గౌడ్ తదితరులు.ముగింపులో నాయకులు మాట్లాడుతూ ఆవిడ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ధైర్యం లభించాలని ప్రార్థిస్తున్నాం. ఇలాంటి సందర్భాల్లో మానవత్వమే మన బలం" అని పేర్కొన్నారు.



# భూభారతికార్యక్రమం సందర్భంగా

ప్రజావాణి కార్యక్రమం రద్దు,.-కలెక్టర్ బి.యం.సంతోష్ కుమార్,. ప్రజలు కలెక్టరేట్కు వచ్చి ఇబ్బందులు పడకూడదు,. జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 20 (ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కలెక్టరేట్లో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావా ణికార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటన తెలిపారు. జిల్లాలో ఈ నెల 29 వరకు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందున ఈనెల 21వ తేదీ (సోమవారం) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగింని కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సోమవారం కలెక్టర్ కార్యాలయం వచ్చి ఇబ్బంది పడకూడదని తెలియజేశారు.



# ఘనంగా పెద్దిరెడ్డి రాజా జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 20)సూర్యాపేట:



మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పెద్దిరెడ్డి రాజా జన్మదిన వేడుకలు ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో పలువురు నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల పక్షపాతిగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధిలో పెద్దిరెడ్డి రాజా ఎనలేని కృషి చేశారని అన్నారు.అనంతరం పెద్దిరెడ్డి రాజా కుమారుడు పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తికి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దిరెడ్డి రాజా కుమారుడు పెద్దిరెడ్డి కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ ఫ్లై ఓవర్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి రాజా సోదరులు పెద్దిరెడ్డి గణేష్, పెద్దిరెడ్డి చంద్రశేఖర్, పెద్దిరెడ్డి కృష్ణ,నాయకులు డాక్టర్ రామ్మూర్తి యాదవ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్తా, నేరెళ్ల మధు గౌడ్, గుడిపూడి వెంకటేశ్వరరావు, మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ ఉల్లా, నిమ్మల వెంకన్న, గోదాల రంగారెడ్డి, రాచకొండ శ్రీనివాస్, మీలా వంశీ,సూరయ్య,గోపగాని గిరి,ధర్మా నాయక్, సకినాల కృష్ణ, కారింగుల వేణు, గుణగంటి మధు, గాలి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# యువత బెట్టింగ్ కు దూరంగా ఉండాలి

– సామాజిక కార్యకర్త దబ్బుటి శేఖర్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ కు జరుగుతున్న సందర్భంగా స్మార్ట్ ఫోన్ లో ఆన్లైన్ గేమ్స్ కి యువత బెట్టింగ్ దూరంగా ఉండాలని మద్యం సేవించి మైకంలో ఛాలెంజ్ గా బెట్టింగ్ పెట్టి మీరు ఇబ్బందులకు గురి కావద్దని మీ కుటుంబాన్ని దూరం చేసుకోవద్దని మీ మీద ఎన్నో ఆశలతో మీ కుటుంబం ఆధారపడి ఉంటుంది కావున మీ జీవితాన్ని స్పైల్ చేసుకోకుండా మీ కుటుంబానికి భరోసాగా ఉండాలని సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు , సామాజిక కార్యకర్త దబ్బుటి శేఖర్ యువతకు సూచన చేశారు.

# ఐకెపి వద్ద కొనుగులు కేంద్రాలు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

పోచంపల్లి మండలం ధర్మారెడ్డి పల్లి,వంక మామిడి గ్రామంలో ఐకెపి వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలను చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించడం జరిగింది,ఆయనతోపాటు చౌటుప్పల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మర్రి రాజిరెడ్డి,సుర్వి వెంకటేష్ గౌడ్ ,సప్పిడి సంజీవరెడ్డి, పబ్బుశ్రీకాంత్, బోయ వెంకట్, పోచంపల్లి మాజీ వైస్ ఎంపీపీ సామ మధుసూదన్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ జంగారెడ్డి,మాజీ సర్పంచ్ ఉప్పునూతల వెంకటేష్ ఉప సర్పంచ్ జంగయ్య,అంబరీష్ రెడ్డి,కొట్టం కరుణాకర్ రెడ్డి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,



# బిఆర్ఎస్ రజతోత్సవానికి మునుగోడు నుంచి సిద్ధం

కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారి నేతృత్వంలో సమీక్ష


ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



బిఆర్ఎస్ పార్టీ 27వ రజతోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ లో జరుగనున్న భారీ బహిరంగ సభకు సంబంధించి మునుగోడు నియోజకవర్గ స్థాయిలో ఏర్పాట్లను మాజీ శాసనసభ్యులు మరియు మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి వరంగల్ ఎల్కతుర్తి లో ఆదివారం నాడు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తలతో కలిసి సభ ఏర్పాట్లను సమీక్షించారు. బహిరంగ సభ విజయవంతం కావడానికి అవసరమైన ప్రతి అంశంపై చర్చ సాగించారు. భద్రత,పార్కింగ్,రవాణా, వాహనాల నిలిపివేత,సభ ప్రాంగణంలో ప్రజల కదలికలు, వేదిక ఏర్పాట్లు,స్వాగత ఏర్పాట్లు,వాలంటీర్స్ బాధ్యతలు తదితర అంశాలపై విస్తృతంగా సమీక్ష జరిపారు. భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి: సభలో పాల్గొనే వారికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు పోలీస్ శాఖతో సమన్వయం. పార్కింగ్ నిర్వహణ: వాహనాల రాకపోకలకు ఆటంకం లేకుండా పార్కింగ్ స్థలాల కేటాయింపు. ప్రజల సౌకర్యాలపై దృష్టి మంచినీటి పంపిణీ, వైద్య సదుపాయాలు, టాయిలెట్ ఏర్పాట్లు తదితర అంశాలపై ప్రణాళిక. సభ స్థల పరిశీలన వేదిక నిర్మాణం, మైక్ సౌండ్ వ్యవస్థలపై సమీక్ష. కార్యకర్తల సమన్వయంప్రతి బూత్ స్థాయిలో ఉన్న నాయకులు, కార్యకర్తలతో సమన్వయం. ఈ సందర్భంగా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ,బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ఓ చారిత్రక ఘట్టంగా మిగలాలని,ప్రతి కార్యకర్త ఒక సేవాదారి లా వ్యవహరించాలని" పిలుపునిచ్చారు.

# జూబ్లీహిల్స్ పెద్దమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్


- నియోజకవర్గ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం దేవిని ఆశీస్సులు కోరిన ఎమ్మెల్యే
- ప్రముఖులకు భోజన విందుతో ఆదరాభిమానాలు రాజేంద్రనగర్ ప్రతినిధి, ఏప్రిల్ 20(ప్రజా గొంతుక)



రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని, నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుతూ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ప్రముఖ శ్రీ పెద్దమ్మ తల్లిగారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక దీవెనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు మధ్యాహ్నం విశిష్ట భోజన విందు ఏర్పాటు చేశారు. ఇందులో పాల్గొన్న ప్రముఖులు,మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కె. రామకృష్ణారెడ్డి,గుడ్డిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజు,నార్సింగి మార్కెట్ కమిటీ చైర్మన్ కోట వేణు గౌడ్మాజీ వైస్ చైర్మన్ బుదోళ్ల శ్రీరాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ బాల్ రెడ్డి, ఎర్పల కుమార్, లక్ష్మిశ్రీ,మాజీ కౌన్సిలర్స్ బుదోళ్ల కావ్య శ్రీరాములు, యాలాల లావణ్య నరేష్, శైలజఇతర నాయకులు శ్రవణ్ కుమార్, లక్ష్మయ్య, విజయ్ రెడ్డి, శివగంగా తదితరులుప్రత్యేక పూజలు అనంతరం, నేతలందరూ కలిసి పెద్దమ్మ తల్లిని దర్శించుకొని జనహిత, సమాజాభివృద్ధి, సమానత కోసం ప్రార్థనలు చేశారు.

# మార్కెట్ కమిటీ డైరెక్టర్ పబ్బ శ్రీకాంత్ కు సన్మానం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ లో నూతనంగా డైరెక్టర్ గా నియమితులైన పబ్బ శ్రీకాంత్ గౌడ్ కు చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ పూలమాల వేసి శాలువా తో సత్కరించి అభినందించడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ పంతులు ఆశీర్వదించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దండ అరుణ్ కుమార్ అన్నెమోని గోవిందరాజు మామిడి రాములు మునుకుంట్ల జంగయ్య జక్కర్తి శేఖర్ మామిడి శివ కుమార్, మొగుదాల రాకేష్,అన్నెమోని శివాజీ, వర్కాల ప్రసాద్, బత్తుల వికాస్, సారథి పాల్గొని అభినందించారు.

# ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ.


శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 20:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, దంతాలపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జండా ఆవిష్కరణ చేసుకోవడం జరిగింది. గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ జాతి ఆత్మగౌరవాన్ని కాపాడుతూ సమాజంలో అన్ని కులాలకు అండగా నిలిచి 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో ఎస్సీ ఎ బి సి సాధించిన బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో పొందుపరిచిన 15% రిజర్వేషన్లు 59 అన్ని కులాలకు సమన్యాయం జరగాలని 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి వర్గీకరణ సాధించి పద్మశ్రీ అవార్డు సాధించిన మహా నాయకుడు గౌరవ మందకృష్ణ మాదిగ ఇట్టి విషయంలో 59 ఉప కులాల బహుజన బిడ్డలు విద్యావంతులు పెద్ద చదువులు చదవాలని ఎవరు చదువులు ఆపకుండా తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని ప్రతి ఒక్కరిని ఉన్నత చదువులు చదివించాలని అప్పుడే అసమానతలు సంపూర్ణంగా మన నుండి తొలిగిపోతాయని విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సమధ్యక్షత వహించిన తమ్ముడు కన్నారం కుమార్ మాదిగ. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని జండా ఆవిష్కరణ చేసిన ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కొమ్ము చేకులన్న అన్న మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు ఉషన్న గళ్ళ మురళి మాదిగ శివంపేట ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పెద్దకొల్ల లింగం మాదిగ ఎమ్మార్పీఎస్ దంతాలపల్లి గ్రామ కమిటీ నూతన నాయకులు యువకులు మాదిగ గూడెంలో డప్పులరాలి నిర్వహించి జండా ఆవిష్కరణ చేసుకోవడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మహిళలు విద్యావంతులు యువకులు భారీ ఎత్తున పాల్గొన్నారు ఇట్టి జెండా పండుగను పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. సామాజిక ఉద్యమ నమస్కారాలతో మీ చెట్లపల్లి యాదగిరి మాదిగ ఎమ్మార్పీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు

# ఘనంగా చంద్రబాబునాయుడు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగినది. కేక్ కటింగ్ చేసి తమ అభిమాన నాయకుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ దేశ రాజకీయాల్లోనే తనదైన ముద్ర వేసుకున్న విజినరీ లీడర్, గొప్ప దార్శనీయుడు, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత, అమరావతి సృష్టికర్త, 40 సంవత్సరాల రాజకీయ ఉద్దండుడు, నారా చంద్రబాబు నాయుడు ఇలాంటి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని, తెలుగు రాష్ట్రాలకు తన సుపరిపాలన అందిస్తూ, ప్రపంచ దేశాలలో కూడా తెలుగువారి స్థానాన్ని పటిష్టపరిచేలాగా అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు నందమూరి సత్యనారాయణ, మైనేని రవికుమార్, మరీదు బరకయ్య, గంగుల శ్రీనివాసరావు,ఏసుపోగు నాగేశ్వరావు, తూము పురుషోత్తం మండేపూడి గోర్కే, సాధినేని సీతారామకృష్ణ,బంధం రంగయ్య, సంద్ర ప్రసాద్, యనమద్ది యాదయ్య రావూరి మంగయ్య మామిళ్ళ నరసింహారావు, బండి రామారావు,వనమా హరిబాబు, గుడారి వెంకయ్య, దుగ్గి భద్రయ్య, మామిళ్ళ కొండల రావు, గుడిపూడి అప్పారావు, తాత శ్రీనివాసరావు, మోదేపల్లి శ్రీనివాసరావు, కోట గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జొన్నలకొనుగోలుకేంద్రాన్నిప్రారంభించినఎంపీఎమ్మెల్యే

ప్రజగొంతుక న్యూస్



సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలంలోని తడ్కల్ గ్రామంలో ఆదివారం జొన్నల కొనుగోలు కేంద్రాన్ని జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి కలిసి ప్రారంబించారు అనంతరం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో రైతులు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుతమే కొనుగోలు చేసి దళారుల మోసాన్ని ఎండగట్టాలని ధాన్యం సేకరించిన నాలుగు అయిదు రోజులలో నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయితయని ఎంపీ ఎమ్మెల్యే అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్టి మండల వ్యవసాయ అధికారి హరీష్ సొసైటీ చైర్మన్ మారుతిరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్న మల్లారెడ్డి మాజీ ఎంపీపీ దామ నాగన్న మాజీ సొసైటీ వైస్ చైర్మన్ డాక్టర్ హమీద్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్ద మల్లారెడ్డి బ్రహ్మానంద రెడ్డి కోటగిరి మనోహర్ తట్టి వీరేశం పార్టీ కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ బోర్డ్ చట్ట సవరణకు వ్యతిరేకంగా సిపిఎం మరియు ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్



కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన ముస్లింలకు సంబంధించిన వక్ఫ్ బోర్డు సవరణ చట్టానికి వ్యతిరేకంగా బోనకల్ మండల కేంద్రంలో బోసు బొమ్మ సెంటర్ వద్ద ఆదివారం ర్యాలీ మరియు నిరసన కార్యక్రమాన్ని సిపిఎం మండల కమిటీ మరియు ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ చట్ట వ్యతిరేక నిరసన కార్యక్రమం లో సిపిఎం డివిజన్ కమిటీ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టాన్ని సవరించడం ద్వారా బిజెపి ప్రభుత్వం యొక్క ఆర్ఎస్ఎస్ భావాలు బయటపడ్డాయని, పూర్వం ముస్లిం రాజులు ముస్లిమ్స్ యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని వారి భవిష్యత్తు తరాల కోసం కొన్ని ఆస్తులను కేటాయించిందని వాటిపై కేంద్ర ప్రభుత్వానికి ఎటువంటి హక్కు లేదని అటువంటి ఆస్తుల పై చట్ట సవరణ చేసి హిందువులను వక్ఫ్ బోర్డులో సభ్యులుగా చేర్చి ఆ చట్టాన్ని నిర్వీర్యం చేయుటకు కుట్ర పన్నినదని విమర్శించారు. జిల్లా రాజకీయ విద్యా విభాగం నాయకులు పల్లా కొండలరావు మాట్లాడుతూ భారత దేశం లౌకిక రాజ్యమని ఈ దేశంలో అన్ని మతాలవారు సమానమని రాజ్యాంగం తెలియజేస్తుందని కానీ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మతాల మధ్య ఉన్న ఐక్యతను చెడగొట్టి మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తుందని దుయ్యబట్టారు. బోసు బొమ్మ సెంటర్ వద్ద ఉన్న మజీద్ మొలిసాబ్ మాట్లాడుతూ వక్ఫ్ బోర్డు చట్టసవరణను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. మాకు మద్దతుగా నిలిచి సంఘీభావం తెలిపినటువంటి సిపిఎం నాయకులకు ముస్లిం నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా మాజీ కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు దొండపాటి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కిలారు సురేష్, మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత, పిల్లలమర్రి వెంకట అప్పారావు, తెల్లాకుల శ్రీనివాసరావు, కందికొండ శ్రీనివాసరావు, దొండపాటి సత్యనారాయణ, గుగులోతు నరేష్, నోముల పుల్లయ్య, కూచిపూడి మురళి, సిఐటియు మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు, ఉప్పర శ్రీను, చలమల హరికిషన్ రావు, గండు సైదులు, చేపూరి వెంకటేశ్వర్లు, బొప్పాల రమేష్, యేసుపోగు బాబు మరియు ముస్లిం నాయకులు బుజ్జి మేస్త్రి, ఎస్.కె మౌలాలి, ఎస్ కె సిలార్, ఎస్ కే బాబు, ఎస్.కె మదర్ సాహెబ్, ఎస్కే జమీల్, ఎస్కే నన్నేసాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి వడ్ల కొనుగులు కేంద్రాలు ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



పోచంపల్లి మండలం ధర్మారెడ్డి పల్లి,వంక మామిడి గ్రామంలో ఐకెపి వడ్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలను చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య ప్రారంభించడం జరిగింది,ఆయనతోపాటు చౌటుప్పల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మర్రి రాజిరెడ్డి,సుర్వి వెంకటేష్ గౌడ్ ,సప్పిడి సంజీవరెడ్డి, పబ్బుశ్రీకాంత్, బోయ వెంకట్, పోచంపల్లి మాజీ వైస్ ఎంపీపీ సామ మధుసూదన్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ భూపాల్ రెడ్డి, వైస్ చైర్మన్ జంగారెడ్డి,మాజీ సర్పంచ్ ఉప్పునూతల వెంకటేష్ ఉప సర్పంచ్ జంగయ్య,అంబరీష్ రెడ్డి,కొట్టం కరుణాకర్ రెడ్డి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు,

# టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదినం సందర్భంగా చౌటుప్పల మున్సిపల్ కేంద్రంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో జనం మెచ్చిన జననాయకుడు నారా చంద్రబాబునాయుడు పేరున ప్రత్యేక పూజలు జరిపించి వారికి పూర్తి ఆయురారోగ్యాలు కల్పిస్తూ భగవంతుడు ఆశీర్వదించాలని పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం చౌటుప్పల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 75వ జన్మదినం సందర్భంగా ప్రత్యేక కేకును తయారు చేయించి కట్ చేయడం జరిగినది.ఈ సందర్భంగా మునుగోడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య మాట్లాడుతూ విజన్ ఉన్న నాయకుడు ముందు చూపు నాయకుడు ప్రజల కోసం ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే మహోన్నత వ్యక్తి చంద్రబాబు నాయుడు అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉన్నటువంటి రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా తయారు చేశారని ఆలపించారు.హైటెక్ సిటీ విమానాశ్రయం ఔటర్ రింగ్ రోడ్ సైబరాబాద్ ఐటి రంగాన్ని అభివృద్ధిలోకి తీసుకువచ్చినటువంటి ఘనత చంద్రబాబు నాయుడు ది అని అన్నారు వారి యొక్క విజయం ద్వారా రాబోవు కాలంలో 20047 కాలం నాటికి భారతదేశం ప్రపంచంలోనే నిలిచే విధంగా వారి యొక్క రూపకర్తగా వ్యవహరిస్తూ ఇట్టి విషయాన్ని భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీకి వివరించినటువంటి నాయకులు చంద్రబాబు నాయుడు అన్నారు.కావున భగవంతుడు వారికి పూర్తి ఆయురారోగ్యాలు కల్పిస్తూ ఆశీర్వదించాలని భగవంతునిని కోరారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి వరకాల వెంకటేష్ గౌడ్ చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్ కార్యదర్శి చిలివేరు రాజు మండల కార్యనిర్వ కార్యదర్శి తడక వెంకటేష్ మండల రైతు అధ్యక్షులు ముత్యాల పాపిరెడ్డి మండల బీసీ సెల్ అధ్యక్షులు గోవిందా చారి పట్టణ ఉపాధ్యక్షులు గోషిక పాండు శ్రీనివాస్ గౌడ్ నూనె వెంకటేశం గుర్రం నరసింహా యాట వెంకటేశం కృష్ణ తేజ నూనె లింగస్వామి తీగుళ్ళ ఐలయ్య కోటేష్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. చౌటుప్పల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడిగా మూడు పర్యాయాలు పనిచేసినటువంటి ఓరగంటి సాయిలు గౌడ్ ను మరియు పార్టీ సీనియర్ నాయకులు ఓరగంటి బొవయ్య ను తెలుగుదేశం పార్టీ పక్షాన సన్మానించడం జరిగిందని తెలియజేశారు.

# మధిర పట్టణంలో మెగాజాబ్‌మేళా

ప్రజా గొంతుక న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్



మధిర నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువతి, యువకులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు.తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన శ్రీ మల్లు భట్టి విక్రమార్క చొరవతో మన మధిర నియోజకవర్గంలోని అన్ని మండలాల నిరుద్యోగ యువత కోసం 80o కంపెనీలు 5000 ఉద్యోగాలు మన మధిర కి వస్తున్నాయి. కావున మండలంలోని గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాకు హాజరు కావాలని, గోవిందపురంలో మెగా జాబ్ మేళ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో యువజన నాయకుడు ఉమ్మినేని రమేష్ కళ్యాణ నాగేశ్వరరావు పుల్లయ్య మనోజ్ వెంకటేశ్వర్లు నాగభూషణం డాక్టర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్లను ఆదుకోవాలి

ప్రజాగొంతుక( మెదక్ ప్రతి నిది ఏప్రిల్ 20)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఉచిత బస్సు పథకం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్ కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయవలసిందిగా మెదక్ జిల్లా నాన్ పొలిటికల్ జేఏసీ అధ్యక్షులు మొహమ్మద్ జఫిరుద్దీన్ డిమాండ్ చేశారు.ఉచితంగా బస్సులు నడవడం వలన ఆటో డ్రైవర్లు ఈఎంఐ కట్టలేక ఆత్మహత్యల పాల్పడుతున్నారని అన్నారు.ఏప్రిల్ 25 తేదీ నాడు మెదక్ జిల్లా నుండి ఆకలి కేకల రథయాత్ర ప్రారంభం అవుతుందన్నారు.తెలంగాణ లోని మొత్తం 119 నియోజకవర్గాలలో తిరుగుతూ..మే 27 ఇందిరా పార్క్ వద్ద ముగించడం జరుగుతుందన్నారు.ఆటో డ్రైవర్లపై దయ చేసి సమస్యలకు పరిష్కారం చూపగలరని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి తెలియజేయనున్నారు.ఈసందర్భంగా మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు రాకేష్ గోస్వామి,కార్యనిర్వాహక కార్యదర్శి డి భూమయ్య,మెదక్ టౌన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజీబ్ తదితరులు ఉన్నారు.కాగా..ఆటో కేకలు రథయాత్ర 27 తేదీ నుండి మెదక్ వెల్కమ్ బోర్డు నుంచి ప్రారంభమై ఓల్డ్ బస్టాండ్ చమన్ బస్ డిపో నుండి న్యూ బాయ్స్ హైస్కూల్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు ఉంటుందన్నారు.ఈ రథయాత్రలో ఆటో డ్రైవర్లు అధిక సంఖ్యలో పాల్గొని రథయాత్రను విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

# నేడే భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు

ప్రజాగొంతుక (పాపన్నపేటఏప్రిల్ 20)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14 న ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూ భారతి ఆర్.ఓ.ఆర్ చట్టం గురించి మల్లంపేటలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించనున్నారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మల్లంపేట గ్రామం లోని రైతు వేదికలో మెదక్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ఈకార్యక్రమం జరగనుంది.ఈసందర్భంగా రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని స్థానిక తహసీల్దార్ సతీష్ కుమార్ తెలిపారు.






# సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలపై చర్యలు తీసుకోవాలి

ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు రామావత్ సంతోష్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్.ఎస్.యు.ఐ జిల్లా అధ్యక్షుడు రామావత్ సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. ఎన్.ఎస్.యు.ఐ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట ఎస్సై కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధ్యులపై తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టంగా కోరారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట నియోజకవర్గ అధ్యక్షుడు లడ్డు యాదవ్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్, ఎన్.ఎస్.యు.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, అచ్చంపేట మండల అధ్యక్షుడు అంజి యాదవ్,నాయకులు అంజి,తిరుపతి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలు గ్రామాల్లో బీ ఆర్ ఎస్ వాల్ పోస్టర్ ఆవిష్కరణ - మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి .

వరంగల్ జిల్లా : చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ), 20 ఏప్రిల్ 2025.



నర్సంపేట మాజీ శాసనసభ్యులు గౌరవ శ్రీ పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాలు మేరకు చెన్నారావుపేట మండలం లోని పలు గ్రామాల్లో, ఖాదర్ పేట,గొల్లపల్లి,గొల్లభామ తండ,సూర్యాపేట తండ,సన్నాహాక సమావేశాన్ని నిర్వహించి,వాల్ పోస్టర్లు ఆవిష్కరించి,సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ నెల 27న వరంగల్ ఎల్కతుర్తి లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను సక్సెస్ చేయాలని,ప్రతి పల్లెలో పార్టీ జెండా ఎగరాలని, ప్రజలకు గులాబీ జెండా ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,రజతోత్సవ సభకు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా మండల బాధ్యులు బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బాల్నే వెంకన్న మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు, ప్రయోజనాల కోసమే కేసీఆర్ పార్టీని స్థాపించారని తెలిపారు. నాటి నుంచి రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం అహర్నశలు పాటు పడుతున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర సాధన కోసం పదువులను లెక్కచేయలేదని, చావుదాకా వెళ్లి తెలంగాణను సాధించినట్లు గుర్తు చేశారు.కొట్లాడి సాధించుకున్న రాష్ట్రాన్ని పదేండ్ల కేసీఆర్ పాలనలో అన్నిరంగాల్లో దేశంలోనే నెంబర్ వన్ గా తీర్చిదిద్దినట్లు పేర్కొన్నారు. రజతోత్సవ సభకు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నెల 27న ప్రతి గ్రామ గ్రామాల్లో గులాబీ జెండా ఎగురవేసి సభకు బయలుదేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అశోక్ ,మండల నాయకులు మాజీ సర్పంచ్ అనుముల కుమారస్వామి, సొసైటీ వైస్ చైర్మన్ మల్లయ్య,మాజీ సర్పంచ్లు,విజయరామరాజు,గుగులోతు లాలు నాయక్,మండల నాయకులు నామిడ్ల సురేష్, మాజీ ఎంపిటిసిలు,గ్రామ పార్టీ అధ్యక్షులు,చింత మహేందర్,శరలు,రెడ్యా నాయక్, వీరన్న,సొసైటీ డైరెక్టర్లు,గ్రామ కమిటీ నాయకులు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# సోలార్ విద్యుత్ తో ఆదాయం పొందాలి

శివసాయి మార్కెటింగ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ శ్రీనివాస్ గుప్తా

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 20)సూర్యాపేట :

ప్రజలు తమ ఇంటిపైన సోలార్ ప్యానల్స్ ను ఏర్పాటు చేసుకుంటే ఉచిత విద్యుత్ తో పాటు ఆదాయాన్ని కూడా పొందవచ్చని శివసాయి మార్కెటింగ్ మేనేజింగ్ డైరెక్టర్ బుద్ధ శ్రీనివాస్ గుప్తా అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో రామలింగేశ్వర స్వామి దేవాలయం సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన శివసాయి మార్కెటింగ్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.ఇంటిపై సోలార్ ప్యానల్ ఏర్పాటుకు 90శాతం బ్యాంక్ లోన్, రూ.78 వేల సబ్సిడీ వస్తుందని అన్నారు.ఈ సోలార్ ప్యానల్ ఇన్ స్టాలేషన్ద్వారా 30 సంవత్సరాల వరకు విద్యుత్ ను పొందడమే కాకుండా మిగిలిన విద్యుత్ ని అమ్ముకొని ఆదాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు.ఐదేళ్ళ వరకు ఎలాంటి సమస్యలు రాకుండా తాము సేవలు అందిస్తామని చెప్పారు.సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సోలార్ విద్యుత్ తో పాటు ఆదాయంను పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ మేనేజర్ బైరు రమేష్, డీలర్ గొడిశాల శంకర్, సవరాల సత్యనారాయణ, తోట శ్యాంప్రసాద్, మొరిశెట్టి ఉపేందర్, వెంపటి పురుషోత్తం,తోట సత్యనారాయణ, ఎ.గోపయ్య తదితరులు పాల్గొన్నారు.



# యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులుగా తగుళ్ళ జనార్దన్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 20)సూర్యాపేట:




యాదవ హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులుగా తగుళ్ళ జనార్దన్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు హైదరాబాదులో జరిగిన ప్లీనరీ సమావేశంలో జాతీయ అధ్యక్షులు మేకల రాముల యాదవ్ నియామక పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా యాదవుల అందరిని ఒక్క తాటి మీదికి తీసుకొస్తానని, రాజ్యాధికార దిశగా సంఘాన్ని బలోపేతం చేస్తానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. మైనార్టీ జనాభా కలిగిన అగ్రకులాలు చట్టసభలలో అధిక శాతం ఉంటున్నారని, అధిక శాతం ఉన్న మా యాదవ కులం చట్టసభలలో లేరని ఆవేదన వ్యక్తం చేశారు. మంచికి మరో పేరే యాదవ కులం అని అన్ని వర్గాల వారికి తెలిసినప్పటికీ, మా యాదవులని రేవంత్ రెడ్డి క్యాబినెట్లోకి ఎందుకు తీసుకోవట్లేరని ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా క్యాబినెట్ లోకి మా యాదవులను తీసుకోకపోతే, మీ పార్టీకి మునగడ లేకుండా చేస్తామని తెలియజేశారు. యాదవ రాజులు ఈ భారతదేశాన్ని పరిపాలించారు, మళ్లీ రానున్న రోజుల్లో భారతదేశాన్ని, తెలంగాణ రాష్ట్రాన్ని తప్పకుండా యాదవులే బహుజనులను కలుపుకొని పరిపాలిస్తారని, అధికారంలోకి యాదవులు వస్తారని తెలియజేశారు. యాదవులకు జన బలం ఉంది, ఆర్థిక బలం ఉంది, పరిపాలన ఎలా చేయాలో తెలుసు, మేధావి వర్గం ఉంది, అన్ని తీర్లుగా ఉన్నాము, ఇక రాజ్యాధికార దిశగా ప్రయాణం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ యొక్క నియామకంలో పాల్గొన్నవారు యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు జటంగి వెంకట నరసయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి నరసింగరావు యాదవ్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు తిరుగుడు రవి యాదవ్, చిన్ని కృష్ణ యాదవ్, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎండను సైతం లెక్క చేయకుండ పాదయాత్ర

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ లో నిర్వహించబోయే భారీ బహిరంగ సభ విజయవంతం కావాలని మునుగోడు నియోజకవర్గం బిఆర్ఎస్వి-బిఆర్ఎస్వై మహా పాదయాత్ర చేసిన నాయకులను అభినందించిన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి.వారు మాట్లాడుతూ పాదయాత్ర చెయ్యడం చరిత్ర అని నిప్పులు కురిసే ఎండను సైతం లెక్క చేయకుండా కెసిఆర్ పై బిఆర్ఎస్ పార్టీ పై మీకు ఉన్న అభిమానాన్ని వెలకట్ట లేమని రానున్న రోజుల్లో బిఆర్ఎస్వి-బిఆర్ఎస్ వై ఆధ్వర్యంలో మునుగోడు నియోజకవర్గంలో గ్రామ గ్రామాన పాదయాత్ర చేపట్టి కాంగ్రెస్ పార్టీ మోస పూరిత అమలు కానీ 6 గ్యారెంటీలను ఎండగట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో చింతల దామోదర్ రెడ్డి బిఆర్ఎస్వి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు.నలపరాజు రమేష్ పెద్దింటి బుచ్చిరెడ్డి బొడ్డు శ్రీనివాస్ రెడ్డి గిర్కటి నిరంజన్ గౌడ్ మెట్టు మహేశ్వర్ రెడ్డి చిన్నం బాలరాజ్ ఢిల్లీ మాధవరెడ్డి కొత్త పర్వతాలు ఉడుగు మల్లేశం గౌడ్ తాడూరి పరమేష్ గుండెబోయిన వెంకటేష్ యాదవ్ మల్లేష్ గౌడ్ కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉల్లాసంగాఉత్సాహంగా పాఠశాల వార్షిక వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




రాయికల్ మండలంలోని రామాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రాథమిక,ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన పలు భక్తి,జానపద,సామాజిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.మొదటి సారిగా పాఠశాల వార్షిక వేడుకలు నిర్వహించడంతో గ్రామస్తులు,పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రారంభం నుండి మొదలుకొని ప్రస్తుతం వరకు విద్యను అభ్యసించి వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను,ఉద్యోగస్తులను పాఠశాల యాజమాన్యం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి నరేందర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం గ్రామస్తులు కలిసికట్టుగా కృషి చేయడం అభినందనీయమని పాఠశాలల్లో ప్రతిఏటా 100% పదవ తరగతి ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా గురువులు పనిచేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాలకు సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వాసవి రవి బెజ్జంకి మోహన్ మాజీ ఉపసర్పంచ్ జగిలేటి హరీష్ రావు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు లక్ష్మి ,రాజేశ్వరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత, పాఠశాల పూర్వ విద్యార్థులు, ఉద్యోగస్తులు వేల్పుల స్వామి, బొమ్మకంటి సునీల్ కుమార్,వడకాపురం సత్య వంశీ,నరేష్,గంగస్వామి,నాగరాజు,రమేష్,లక్ష్మి కాంతం,విజయ్,ప్రతాప్,రమ,నరేష్,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు,మాజీ ఎస్ఎంసి చైర్మన్ రమేష్, నాయకులు నారాయణ,రాము,గంగారెడ్డి,పూర్వ విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇటిక్యాల ఎల్లమ్మ దేవాలయంలో పుట్ట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్






రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం రోజున గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవాలయంలో పుట్ట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు... మహిళలు బెల్లపు అన్నం ను నైవేద్యంగా వండుకొని, బోనం నెత్తిపై పెట్టుకుని డప్పు చప్పుళ్ల మధ్య, పురవీధుల గుండా వెళ్లి ఎల్లమ్మ తల్లికి మా పిల్లలు మా కుటుంబాలు బాగుండాలని మొక్కుకొని కొబ్బరికాయలు కొట్టి, ఒడి బియ్యం పోసి, కుడుకలు, కనుములు సమర్పించారు.. అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు.. పుట్ట ఎల్లమ్మ విగ్రహ దాత ఉత్కం సాయ గౌడ్ రాధా దంపతులకు గౌడ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరిపెల్లి లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు కోటగిరి రాజేశం గౌడ్, క్యాషియర్ అనుపురం రాజా రమేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు, మహిళలు, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# యేసు క్రీస్తు మరణం పై విజయమే 'ఈస్టర్"

బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 20) సూర్యాపేట:




పట్టణ కేంద్రంలోని నాలుగో వార్డు నందు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ ప్రపంచ క్రైస్తవులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ మరణంపై యేసు గెలిచిన విజయోత్సవంగా యేసుక్రీస్తు పునరుత్థానాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు ఈస్టర్ పండుగ జరుపుకుంటారనీ అన్నారు.ప్రపంచం మొత్తంలో కాలిగా వున్నా సమాధి ఒక్క యేసుక్రీస్తు ప్రభుదే అనీ కొన్ని వేల సంవత్సరాల క్రితం ఎంతో మంది ప్రవక్త లు ప్రవచించిన విదంగా ఆయన ఈ లోకానికి వచ్చి సిలువ వేయబడి చనిపోయి తిరిగిలేచడని అన్నారు. అనంతరం చర్చ్ లో యేసు ప్రభు శిష్యుల పాదాలు కడిగి సేవా చేసిన విధంగా ఈ రోజు సంఘం లో పాదశుద్ధి కార్యక్రమం చేసి మాదిరి చూపించారు. ఈ కార్యక్రమం లో యేసుపాదం, బాబు, కిరణ్, భాస్కర్, జానయ్య, సురేష్, పేతురు, అంజి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రన్నర్స్ వారి ఆధ్వర్యంలో 5కే, 10కే రన్

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 20 (ప్రజాగొంతుక) :




అవంతిక కన్స్ట్రక్షన్? ఇగ్నైట్ కళశాల వారు సంయుక్తంగా తెలంగాణ రన్నర్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం 5కే, 10కే రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిధిగా విచ్చేసి కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,నార్నె శ్రీనివాసరావు లతో కలిసి జెండా ఊపి రన్ను ప్రారంభించారు. ఉదయం నిర్వహించిన 5కే, 10కే రన్ లోయువతీయువకులు, ఉద్యోగులు ఉత్సహంగా పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరిరక్షణకు పాటుపడాలని కోరారు.అనంతరం 5కె, 10కె రన్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన వారికి ఎమ్మెల్యే గాంధీ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అవంతిక కన్స్ట్రక్షన్? అధినేత, శ్రీనివాస్ రెడ్డి,ఇగ్నైట్ కళశాల చైర్మన్ రమేష్ కాలనీ వాసులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న భరతనాట్య నృత్య ప్రదర్శన

శేరిలింగంపల్లి ప్రతినిది, ఏప్రిల్ 20 (ప్రజాగొంతుక) :




శ్రీ నారాయణి నాట్యాలాయ 13వ వార్షిక వేడుకలను పురస్కరించుకుని ఆదివారం మాదాపూర్ లోని శిల్పారామంలో నిర్వహించిన వేడుకల్లో కళాకారుల భరతనాట్య నృత్య ప్రదర్శనలు అధ్యంతం పట్టుకున్నాయి. నారాయణ నాట్యాలయ వ్యవస్థాపకులు, భరతనాట్య గురువు సంతోష కుమార్ తమాంగ్ శిష్య బృందం నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి . ప్రదర్శనల్లో పుష్పాంజలి, విఘ్నేశం అలరిపు, శబ్దం, పదవర్ణం, నటనం ఆదినార్ , నంది చౌల్. క్షేత్రయ్య పదం, తిల్లాన అంశాలను వీరింద, శాన్వి, సహస్ర, అంకిత, సోమా, ఉర్విజ, ఐశ్వర్య, ఇషితా, మోహన, రుచిత, హరిణి, భావనలు ప్రదర్శించి మెప్పించారు. అనంతరం కళాకారులందరికీ జ్ఞాపికలతో సత్కరించారు.

# చంద్రబాబు నాయుడు గారి 75 వ జన్మదినోత్సవ వేడుకలు.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):




గట్టుప్పల్ మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, అపార భగీరదుడు విజనారి లీడర్, భవిషత్తు తరాలకు దిక్షుచి అయినా,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయిడు గారి 75వ ,జన్మదినము సందర్భంగా మునుగోడు నియోజకవర్గం ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు గోసుకొండ వెంకటేష్ ,వేణుగోపాల్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ లు 6 మండలాల కన్వీనర్లు మండల పార్టీ అధ్యక్షులు గడ్డం కృష్ణయ్యగారు. కార్యదర్శి , ఎండి.పాషా గారి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ మరియు మిఠాయిలు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలోముఖ్యతిదులు... భువనగిరి పార్లమెంట్ అడకమిటి సభ్యులు ఎండి. శరీఫ్ బాయ్ నాంపల్లి టీడీపీ అధ్యక్షులు మొగుదల పార్వతమ ,మర్రిగూడ టీడీపీ అధ్యక్షులు దోమల వెంకన్న, . కార్యదర్శి పుప్పలా యాదయ్య ,పోలే మల్లయ్య. మునుగోడు టీడీపీ అధ్యక్షులు పందుల రాములు, నర్సింహా. రాములు. రాజు. నర్సిమ్మా,తిమ్మయ్య గార్లు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు గారి 75 వ జన్మదిన శుభాకాంక్షలు.

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):



మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వరులు నారా చంద్రబాబునాయుడు గారి 75వ జన్మదిన సందర్భంగా ఆదివారం మర్రిగూడ మండల ఇందుర్తి గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు దోమల వెంకన్న ఆధ్వర్యంలో చంద్రబాబునాయుడు గారి 75 జన్మదిన సందర్భంగాశుభాకాంక్షలు తెలియజేసి కేకు కట్ చేయడం జరిగింది. అదేవిధంగా ఇందుర్తి గ్రామంలో పండ్లు, బ్రెడ్, గ్రామ ప్రజలకు మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న పంపిణీ చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,పార్టీ అధిష్టానం మేరకు సభ్యత్వం కార్డులు పంపిణీ చేసినారు. ఈ యొక్క కార్యక్రమంలో మర్రిగూడ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దోమల వెంకన్న, పుప్పాల యాదయ్య, పోలే మల్లయ్య ,వీరమల్ల మల్లేష్ , వీరమల్ల రమేష్ గౌడ్, ఏరుకొండ రాములు, మాదుగుల యాదయ్య, బుర్ర వెంకటయ్య ,డాక్టర్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు